నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 11 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయండి

- మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ
- ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి, టీ. రాజేష్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి టీ. రాజేష్ అన్నారు.గురువారం నారాయణఖేడ్‌లో రాష్ట్రమహాసభల వాల్ పోస్టర్స్ విద్యార్థుల చేతుల మీదుగా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25 ,26, 27 , తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్న కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణలను ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్, స్వరాజ్, యోగి, విష్ణు, గణేష్, వరుణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సమస్యల పరిష్కారనికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

కలెక్టర్ కార్యాలయంలో, ఇందిరమ్మ ఇల్లు, ఎల్ఆర్ఎస్, రాజీవ్ యువ వికాసం పథకం, తాగునీటి ఎద్దడి నివారణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటన తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలైన రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ లో ఇబ్బందులు తలెత్తితే, ఇందిరమ్మ ఇళ్లపై ఏదైనా సమస్యలు ఉంటే, ఎల్ఆర్ఎస్, త్రాగునీటి సమస్యలు తలెత్తితే గ్రీవెన్స్ సెల్ నంబర్ 08455 276155 నెంబర్కు డయల్ చేసి సమస్యల పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. కార్యాలయ పని వేళల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

అభిప్రాయ సేకరణ చేయడం సబబు కాదు

- ప్రభుత్వంపై మండిపడుతున్న గుమ్మడిదల రైతు జేఏసీ నేతలు
- 65వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష
- నిరసనలో పరిశ్రమల ఉద్యోగులు కార్మికుల సంఘీభావం



నవతెలంగాణ-గుమ్మడిదల

ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా విస్మరించి ముందుగానే డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వంపై గుమ్మడిదల మండల రైతు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు తీవ్రంగా మండిపడ్డారు. నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ప్రతిపాదించిన 152 ఎకరాల డంపింగ్ యార్డ్‌కు స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజల నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 65వ రోజుకు చేరాయి. నిరసన కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్యామ్ పిస్టింగ్ పరిశ్రమ ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు. "ఇది కేవలం గ్రామస్తుల సమస్య కాదని, సమీప ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే నిర్ణయం. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ప్రజలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా, ఎలాంటి ప్రజాభిప్రాయం స్వీకరించకుండా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఇప్పుడు నిరసనలు ఊపందుకున్న తర్వాత ప్రజాభిప్రాయ స్వీకరణ చేపడతారా అని ప్రశ్నించారు. ఇది కాదే సరైన కాదని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అలాగే, ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఈ ప్రాజెక్టును ఆపాలని అన్నారు. ప్రజల స్పష్టమైన వ్యతిరేకతను 7 రోజుల్లో వేల సంఖ్యలో డాక్యుమెంటెడ్‌గా సమర్పిస్తాము. ఉద్యమాన్ని మరింత తీవ్రంగా కొనసాగించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం," అని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు జేఏసీ అధ్యక్షులు చిమ్ముల జైపాల్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, అభిశెట్టి రాజశేఖర్, దోమడుగు బాల్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, ఐలేష్, హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సర్, మాధురి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మేడమ్, జిల్లా రెవెన్యూ అధికారి, ట్రెసా అధ్యక్షుడు గంగాధర్, సెక్రటరీ కిరణ్ కార్యవర్గ సభ్యులు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేత




నవతెలంగాణ-కొండాపూర్

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో పనిచేసిన పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించడం లేదని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 21, 22 సమ్మె నిర్వహిస్తున్నామని, సమ్మెలో భాగంగా కొండాపూర్ పంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సీఐటీయూ మండల అధ్యక్షులు సంజీవులు, కార్యదర్శి వెంకయ్యలు మాట్లాడుతూ.. మల్టీపర్పస్ వర్క్ విధానం రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ రూ.15 లక్షల కల్పించాలన్నారు. సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డు ఇవ్వాలని గుర్తు చేశారు. అకాల మరణంలో జీపీ కార్మికుల మృతి చెందిన సందర్భాల్లో రూ.50వేలు అందించాలన్నారు. బాధిత కుటుంబంలో అర్హత కలిగిన వారికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రాజు, రత్నం, కిషన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు సిహెచ్.బుచ్చి రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ సంగారెడ్డి మండలాధ్యక్షులు సిహెచ్. బుచ్చిరాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతూనే ఉందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ధరలు నియంత్రిస్తామని, స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొస్తా అని చెప్పి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. మతాల పేరు మీద, కులాల పేరు మీద ప్రజలను విభజించి పబ్బం గడుపుకొంటుందన్నారు. బడా బాబులకు రాయితులు ఇస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. అచ్ఛేదిన్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకు నిధులు తీసుకు రావడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

మీసేవా కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రంలో తహసీల్దార్ బి.అశోక్ గురువారం తనిఖీ నిర్వహించారు. అనంతరం మీసేవ ఆపరేటర్లతో ఆయన మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తులను పంపేటప్పుడు రిజిస్టర్ చేయాలన్నారు. వివిధ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసేటప్పుడు అవసరమైన పత్రాలను తీసుకురావడానికి దరఖాస్తుదారులు సౌలభ్యం కోసం బ్యానర్‌ను ప్రదర్శించాలన్నారు. ముఖ్యంగా జనన, మరణ ధృవీకరణ పత్రాలు ఆలస్యంగా నమోదు చేయాలన్నారు. అప్‌లోడ్ చేస్తున్నప్పుడు ప్రతి పత్రాన్ని స్కాన్ చేయాలని సూచించారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించలేదు

- అమీన్‌పూర్ తహసీల్దార్ వెంకటస్వామి





నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అమీన్‌పూర్ తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 993లో నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది జేసీబీలతో నేల మట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమించాలని చూస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున మండల పరిధిలోని ప్రభుత్వములను పరిరక్షించడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో అమీన్ పూర్ రెవిన్యూ ఆర్ఐలు రఘునాథరెడ్డి, శ్రీమాన్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వడగళ్ల బీభత్సం ..పంటలకు అపార నష్టం

విరిగిన చెట్లు, రాలిపోయిన మామిడి



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో గురువారం తెల్లవారుజామున వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. తెల్లవారుజాము వేళ మూడు గంటలకు ఉరుములు, మెరుపులతో ప్రారంభమై ఈదురు గాలులతో వడగళ్లు కురిసాయి. దీంతో పంటలన్నీ నేల రాలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. వృక్షాలు నేలకూలాయి. మండలంలోని ఖానాపూర్, మైసంపల్లి, నర్మెట, పాలమాకుల, రాజగోపాల్ పేట, ముండ్రాయి, వెంకటాపూర్, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలతో పాటు పలుచోట్ల ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వడగండ్ల వర్షం కురిసింది. దీంతో కోత దశకు వచ్చిన వరి చేలల్లో వడగండ్ల ధాటికి వడ్లు నేలపాలయ్యాయి. మామిడి తోటల్లో కాయలు రాలి తీరని నష్టం వాటిల్లింది. కొన్ని చోట్ల కళ్లాల్లో ఆరబోసుకున్న వరి, మొక్క జొన్న ధాన్యం తడిసి ముద్దయింది. కొన్ని గ్రామాల్లో వరి చేలలో వరి ధాన్యం పూర్తిగా రాలిపోయి, గడ్డి మాత్రమే మిగిలింది. పాలమాకులలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. సిద్దిపేట హన్మకొండ రహదారి పక్కనే పాలమాకుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం సమీపంలో భారీ వృక్షం వేర్లతో సహా నేల కూలింది. ఈ వృక్షం పక్కనే ఉన్న అజ్మత్ అలీ ఇంటిపై పడడంతో ఇంటికి పాక్షికంగా నష్టం వాటిల్లింది. ముండ్రాయి, నాగరాజు పల్లి రహదారిలో భారీ వృక్షాలు నేలకూలాయి. కూరగాయల తోటలు దెబ్బ తిన్నాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటలకు కురిసిన వడగండ్లు మధ్యాహ్నం 12 గంటల వరకు కరగకుండా పొలాల్లో పేరుకుపోయి ఉండటం వడగళ్ల వాన తీవ్రతకు అద్దం పడుతోంది. ఆరుగాలం కష్టపడి కాపాడుకున్న పంటలు చల్లని తెల్లని నిప్పుల(వడగండ్ల) వాన తమకు కడగండ్లు మిగిల్చాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో రైతులు కన్నీళు దిగమింగుకుని మామిడి తోటల్లో రాలిన కాయలను ఏరుకుంటున్నారు. మండలంలోని రాంపూర్, మగ్దుంపూర్, అంక్షాపూర్, సిద్ధన్నపేట, జేపీ తండా, బద్దిపడగ, దర్గపల్లి, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గ్రామాల్లో గాలి దుమారం తో కురిసిన వర్షం పడడంతో మామిడి తోటల్లో కాయలు నేల రాలాయి. ఈదురు గాలులతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు గ్రామాల్లో గాలివాన బీభత్సానికి ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయి వస్తు సామగ్రి చెల్లాచెదురైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

పంట పొలాలు సందర్శించిన అధికారులు



వడగళ్ల వాన విషయం తెలవగానే మండల వ్యవసాయ అధికారి బి.గీత, వ్యవసాయ విస్తరణ అధికారులు చొప్పరి శిరీష, పవన్, చైతన్య, ప్రేమ్ సాగర్, ప్రవల్లిక, కవిత, సాయి వర్మ రమ్యశ్రీ ఉద్యానవన విస్తరణాధికారి బాలాజీ, రెవిన్యూ అధికారులు, ఆయా గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో తిరిగి పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

అకాల వడగండ్ల వర్షాలతో 80 ఎకరాల వరి పంట నష్టం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి 80 ఎకరాల వరి పంట నష్టం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్ట అంచనాను వేసి గ్రామంలో 80 ఎకరాల వరి పంట నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాజు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-నంగునూరు

వడగళ్ల వర్షం వల్ల నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని వడగళ్ల ధాటికి గురైన పంట పొలాలను గురువారం పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతి కందే సమయంలో ప్రకృతి కోలుకోలేని దెబ్బ కొడుతోందన్నారు. వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వానకు వరి నేలవాలిందని, వడగండ్లకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు వివిధ గ్రామాల్లో పర్యటించి బాధితులను ఓదార్చానని తెలిపారు. గత సంవత్సరం కూడా వడగళ్ల వర్షం వల్ల పంటలు దెబ్బతిన్నాయని, ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి వెంటనే ఎకరానికి రూ.20 వేలను చెల్లించాలని కోరారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వడగళ్ల వర్షం వల్ల 3900 ఎకరాల్లో పంట నష్టం

నవతెలంగాణ-నంగునూరు

గురువారం తెల్లవారుజామున కురిసిన వడగండ్ల వర్షం వల్ల నంగునూరు మండలంలోని కొన్ని గ్రామాల్లో 3900 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి గీత తెలియజేశారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వడగళ్ల వర్షాలకు నంగునూరు మండలంలోని పలు గ్రామాలలో వరి, మొక్కజొన్న పంటల నష్టం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, ఏడీఏ పద్మ తదితరులతో కలిసి పంటలను పరిశీలించామన్నారు. గ్రామాల వారిగా ప్రాథమికంగా పంట నష్టం అంచనా వేశామని తెలిపారు. నంగునూరు మండలం ఖానాపూర్ 310 ఎకరాలు, వెంకటాపూర్ 555, కోనాయిపల్లి 150, తిమ్మాయిపల్లి 102, పాలమాకుల 1010, ముండ్రాయి 602,రాజ్ గోపాల్ పేట 520, నర్మెట 280,మైసంపల్లి 300, మగ్దుంపూర్ 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తెలిపారు.

పిడుగుపాటుకు పాడి ఆవు మృత్యువాత



నవతెలంగాణ-చేర్యాల

పిడుగుపాటుకు పాడి ఆవు మృత్యువాత పడ్డ సంఘటన మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గురువారం తెల్లవారు జామున ఉరుములు, మెరుపులతో పాటు పిడుగు పడటంతో గ్రామానికి చెందిన రైతు కేసిరెడ్డి సురేందర్ రెడ్డి పాడి ఆవు మృత్యు వాత పడింది. ఆవు విలువ సుమారు రూ.1.20 లక్ష వరకు ఉంటుందని, నిరుపేద రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు, గ్రామస్తులు కోరారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మోడీ బడ్జెట్

- మే 20న దేశపు సమ్మెను జయప్రదం చేయండి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్



నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మోడీ బడ్జెట్ ఉందని, ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక బడ్జెట్ అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని భానూర్ బీడీఎల్ పరిశ్రమలో కేంద్ర బడ్జెట్‌పై జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో కార్మికులకు అనుకూలంగా ఏ ఒక్కటి కూడా లేదని, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మాత్రమే ఈ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని విమర్శించారు. కనీస వేతనాలు లేవని, ప్రభుత్వ రంగం బలోపేతం చేయడం లాంటివి ఏ మాత్రం లేదన్నారు. ప్రభుత్వ రంగాన్ని బాలోపేతం చేసే విధంగా బడ్జెట్ లేదన్నారు. ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించేదిగా ఉందన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం అందరు ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా నీరు కారుస్తు ఒందని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ రక్షణ కోసం ఉద్యమించాలని, లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మే 24న జరగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు కే.రాజయ్య, బీడీఎల్ యూనియన్ అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, అడ్వైజర్ యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి, వినోద్, శ్రీధర్, శ్రీనివాస్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న అంగడి బజార్ చౌరస్తా

- నీటిలో నిలబడి సీపీఐ నాయకులు నిరసన



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ చౌరస్తా కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తుండటంతో గురువారం సీపీఐ నాయకులు నీటిలో నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల పట్టణం పేరు పెద్ద ఊరు దిబ్బ అన్న చందంగా మారిందన్నారు. అంగడి బజార్ చౌరస్తాలో ప్రతి మంగళవారం కూరగాయల సంత జరగడంతో పాటు చుట్టుపక్కల మండలాలు, గ్రామాల ప్రజల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో చెరువును తలపించడంతో ప్రజలు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి అంగడి బజార్ చుట్టు పక్కల సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పట్టణ ప్రజలను ఏకం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, వలబోజు నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

సన్నాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.. రైతులు మద్దతు పలకాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- జిల్లాలో 218 వరి కొనుగోలు కేంద్రాలు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం సన్నాలను ప్రోత్సహిస్తుందని, రైతులు మద్దతు పలకాలని, సన్నాలకు బోనస్ రూ.500 చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో అందోల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందించాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో 218 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కానున్నాయన్నారు. ఇందులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 107 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వరి గ్రేడ్ 1 రకానికి రూ.2230, సాధారణ రకానికి రూ.2300 మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. భవిష్యత్తులో రైతులు సన్నాలను సాగు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. యూనివర్సిటీలలో కొత్త కొత్త వంగడాల విత్తనాలను తక్కువ సమయంలో పంటలు చేతికొచ్చే విత్తనాలను సాగు చేసి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అంజయ్య, అక్సానిపల్లి పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, డీసీఓ కిరణ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ వినయ్ కుమార్, సివిల్ సప్లై డిఎం అంబదాస్ రాజేశ్వర్, డీపీఓడిసిఒ శ్రీనివాస్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ మక్త జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల లేమితో ప్రజల ఇక్కట్లు

- తెలంగాణ రాష్ట్ర మాజీ నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం



నవతెలంగాణ-సిద్దిపేట: నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన కు అనే నానుడి నుండి పోతే సర్కారు దవాఖాన కే పోతా అనేలా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానాలను అభివృద్ధి చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ నేను ఫోను బిడ్డో సర్కారు దావకానకు అనేలా ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మాజీ నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు అన్ని రకాల ఏర్పాట్లు చేశారని, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉండేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు కనీస వైద్యం కూడా అందడం లేదని వాపోయారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటు లో ఉండాల్సిన ఆంటీబయాటిక్స్ కూడా డిస్పెన్సరీలో లేకపోవడం బాధాకరమన్నారు. రోగుల అటెండర్లకు కనీస టాయిలెట్ సౌకర్యాలు కూడా లేవని వీటిని వెంటనే మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. జనరల్ ఆసుపత్రి పై నమ్మకంతో పక్క జిల్లాల నుండి కూడా డెలివరీ కోసం, మెరుగైన వైద్యం కోసం ఇక్కడికి వచ్చేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. పాము కాటు వేసిందని చికిత్స కోసం వస్తే కనీసం మెడిసిన్ లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉండి చికిత్స కోసం మందులు రాస్తే బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందని, కుట్లు వేయడానికి దారం, కాటన్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి ఆసుపత్రికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సుందర్, నాయకులు మణిదీప్ రెడ్డి, మోహిజ్, నాగరాజు,

అకాల వర్షాలకు ఆగమైన అన్నదాతలను ఆదుకోవాలి

- ప్రభుత్వం వెంటనే రూ.20 వేల పంట నష్ట పరిహారం అందించాలి
- పంట నష్టం జరిగిన జాబితాను ప్రభుత్వానికి నివేదించాలి
- కలెక్టర్, వ్యవసాయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

నియోజకవర్గంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో బుధవారం రాత్రి వడ గండ్ల వర్షం అన్నదాతలకు తీవ్ర నష్టం చేసిందని, రైతుల అరుగాళ్ల కష్టం నేల పాలయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వరి, మొక్క జొన్న, మామిడి పంటలపై అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందన్నారు. నష్ట పోయిన పంటలకు 20వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు వ్యవసాయ అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటనకు పంపాలని, పంట నష్టంపై అంచనా వేసి నష్ట పోయిన రైతుల జాబితాను ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. ఆందోళనలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. రైతులు ధైర్యంగా ఉండాలని అధైర్య పడొద్దని ఆందోళన చెందొద్దని ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందిస్తా అని హామీ ఇచ్చి, రైతులకు మనో ధైర్యాన్ని నింపారు.

బ్రిటీషర్లు, కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి దోపిడీ శక్తులు

- చరిత్ర తెల్వక మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి
- ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం
- విలేకర్ల సమావేశంలో బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బ్రిటీషర్లు, కాంగ్రెస్, రేవంత్‌రెడ్డిలే దోపిడి శక్తులని, ప్రజల విశ్వాసం కోల్పోయిన రేవంత్‌రెడ్డి చరిత్ర తెల్వక మాట్లాడుతున్నాడని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి విమర్శించారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే దేశానికి హానికరమైన వ్యాధిలాంటిదన్నారు. రిటైర్డ్ బ్రిటీష్ అధికారి ఎట హ్యూమ్ చేత స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ప్రజలను మోసం చేసే రాజకీయాలనే కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చరిత్ర తెల్వకుండా బీజేపీపై విమర్శలు చేయడం సరైందికాదన్నారు. 15 నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని విమర్శించారు. పాలనా వ్యవహారాలు, పార్టీ అంతర్గత విషయాల్లోనూ పట్టు సాధించలేని రేవంత్‌రెడ్డి బీజేపై పై ఘాటైన విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోయారన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పోటీలో పెట్టలేని స్థాయికి కాంగ్రెస్ దిగజారిపోయిందన్నారు. తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే బీజేపీపై అర్థంలేని విమర్శలు చేస్తున్నాడని, ప్రజలు అందరికన్నా తెలివిగల వారని, నిజాల్ని వాళ్లే గ్రహిస్తారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక వివిధ రాష్ట్రాల్లో ప్రచారం చేసినా ఎక్కడా కాంగ్రెస్ విజయం సాధించలేకపోయిందన్నారు. ఇవన్నీ 'నో విజన్, నో మిషన్, ఓన్లీ రాహుల్ గాంధీ పర్మిషన్' అనే రాజకీయ వ్యవస్థకు స్పష్టమైన సంకేతాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004 నుంచి 2014 మధ్య కాలంలో కేవలం 2.09 కోట్ల మందికే ఉపాధి కల్పించబడితే బీజేపీ అధికారంలో మాత్రం 18 కోట్ల మందికి ఉపాధి కల్పించబడిందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు దేశ్‌పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంటక నరసింహరెడ్డి, మల్లికార్జున్ పాటిల్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్, జిల్లా యువ మోర్చా ప్రెసిడెంట్ ప్రవీణ్, జిల్లా కార్యదర్శి విజయకుమార్, అసెంబ్లీ కో-కన్వీనర్ మల్లేష్, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి పాల్గొన్నారు.

కృత్రిమ మేధాతో ఉజ్వల భవిష్యత్తు

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



కృత్రిమ మేధాతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా హత్నూర అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కృత్రిమ మేధతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లాలో కృత్రిమ మేధ ఏఐ ఆధారిత విద్యాబోధనను అన్ని పాఠశాలలో ప్రారంభించాలనే ఉద్దేశంతో జిల్లాలోని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా గల 15 పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో ఏఐ విస్తరింపజేసే క్రమంలో ప్రత్యేకంగా వారికి కంప్యూటర్లను అందజేయడం జరిగిందన్నారు. ఇదివరకే జిల్లాలో కృత్రిమ మేధ ఆధారిత ఏఐ కార్యక్రమాన్ని 33 పాఠశాలల్లో మార్చి 15న ప్రారంభించడం జరిగిందనీ అదేవిధంగా జూనియర్ కళాశాల విభాగంలో అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ హత్నూరకు 10 కంప్యూటర్లు అందజేసి అక్కడ జేఈఈ మెయిన్స్ ఎంసెట్ కోచింగ్ పూర్తి స్థాయిలో నిర్వహించేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మాధురి ,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణీ

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట్ మండలంలోని నాగ్‌దార్, రామచంద్ర తండా, మాట్రాన్ కుంటా తండా గ్రామాల్లో జీఎంఆర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండేషన్ చైర్మెన్ గుర్రపు మచ్చేందర్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు రాగి జావా అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎంఆర్ ఫౌండేషన్ సంస్థ నాయకులు మాట్లాడుతూ.. ఎండాకాలంలో ఉపాధి హామీ పనులు చేసే ప్రజలు కూలీలు దాహంతో తమ ఆరోగ్యాన్ని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి దాహార్తి తీర్చడానికి మచ్చేందర్ సూచన మేరకు అవసరమైన పోషకాహారాన్ని అందించాలనే లక్ష్యంతో అంబలి పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం అంబలి స్వీకరించిన ఉపాధి కూలీలు గుర్రపు మచ్చేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి , బి. తుకారాం,శ్రీనివాస్, నాగధార గ్రామ పెద్దలు శ్రీనివాస్,దేవిదస్, సాయిలు, అమృత్, ఆశయ్య రాములు, పండరి, ఏబు,నర్సింలు, తండా పెద్దలు శంకర్ నాయక్, రాజు నాయక్ ,తదితరులు, పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-జోగిపేట



జోగినాథ స్వామి రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా గురువారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భారతి సిమెంట్ డీలర్ సిహెచ్. నర్సింలు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆర్ డివో పాండు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎం. జగన్ మోహన్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, తహసీల్దార్ ఉమా శంకర్, డిప్యూటీ తహశీల్దార్ మధుకర్ రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు డాకూరి శివశంకర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

-బీజేపీ నేత ఎంపీ బాలయ్య

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం మున్సిపల్ బీజేపీ నేత ఎంపీ బాలయ్య అన్నారు. గురువారం ఆయన మండల తహసీల్దార్‌కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ కాలనీలోని సర్వే నెంబర్ 27 ప్రభుత్వ భూముల్లో కొందరు వ్యక్తులు 80 గజాలు చదును చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా కబ్జా చేస్తూ అమ్ముకుంటున్నా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కోహిర్

అనారోగ్యాన్ని భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొత్తూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ సతీష్ వర్మ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బెస్త జనార్ధన్ (58) వ్యవసాయం చేసుకుంటు జీవించేవాడు. ఆయన గత కొంతకాలంగా కడుపునొప్పి, ఎదలో నొప్పితో బాధపడుతూ ఉన్నాడు. ఆ నొప్పి భరించలేక గురువాం మధ్యాహ్నం మూడు గంటలకు తన సొంత ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడు. అతని భార్య అనుషమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జిల్లా అధికారుల చోరువతో కంప్యూటర్ బహూకరణ

నవతెలంగాణ-న్యాల్‌కల్



జిల్లా అధికారుల ప్రత్యేక చొరవతో రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కలెక్టర్ వల్లూరి క్రాంతి కంప్యూటర్ ను బహుకరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో కలెక్టర్ హెచ్ఎం సఫియా సుల్తానాకు కంప్యూటర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ..రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యాబోధన మెరుగు చేసేందుకు కంప్యూటర్ అందజేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. జిల్లా అధికారులు పాఠశాలకు సందర్శించడంతో పాఠశాలకు ప్రత్యేక చొరవ చూపి కంప్యూటర్‌ను అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థుల కొరకు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠశాల గుర్తించినందుకు కలెక్టర్‌ను హెచ్ఎం సఫియా సుల్తానా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అమీరాబాద్‌లో ఎత్తిపోతల పథకం వైర్ చోరీ

నవతెలంగాణ-న్యాల్‌కల్



అమీరాబాద్‌లో మంచినీటి ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ మోటర్ విలువైన కాపర్ వైర్లను గుర్తు తెలియని దుండగులు దొంగతనం చేసినట్లు ఇరిగేషన్ అధికారులు డిఈ జనార్ధన్ రావు పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ మోటార్ వైర్లు దొంగతనం సంఘటన స్థలాన్ని ఇరిగేషన్ ఏఈ శ్రీహరి, అయుబ్ ఖాన్, సిబ్బంది కుతుబోద్దిన్ సహా పరిశీలించారు . ఇట్టి మోటార్ వైర్లు దొంగతనంపై హద్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఇరిగేషన్ ఏఈ శ్రీహరి తెలిపారు .

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-జోగిపేట

చేపల వేటకు వెళ్లి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన అందోల్ మండల పరిధిలోని మన్నాపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్సై పాండు కథనం ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన చాకలి కిష్టయ్య (43) అనే యువకుడు చేపలు పట్టేందుకు శివారు ప్రాంతంలోని మంజీరా నదికి బుధవారం సాయంత్రం వెళ్లాడు. రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మంజీరా నదిలో చేపల వల చుట్టుకొని నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి తల్లి భూమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

డిప్యూటీ తహసీల్దారుగా ఎస్.మల్లేశం

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మండల రెవెన్యూ నూతన డిప్యూటీ తహసీల్దారుగా ఎస్.మల్లేశం గురువారం బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా గత కొన్ని ఏండ్లుగా పనిచేసినటువంటి కర్ణాకర్‌రావు ఝరాసంఘం బదిలీ కాగా ఆయన స్థానంలో ఎస్ మల్లేశం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజా ప్రతినిధులు ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని కోరుతూ తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్‌డీఓ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయంను ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలకు కావలసిన అన్ని సేవలను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క విభాగం క్షుణంగా తనిఖీ చేసి కార్యాలయం కు వచ్చే ప్రతి ఒక్కరికి జవాబు దారి విధంగా ఉండాలి అని ఉద్యోగులకు సూచించారు. భూమి సమస్య లు గాని విద్యార్థుల కులం ఆదాయ సర్టిఫికెట్ జారిలో అలసత్వం వహించరాదని నాయబ్ తహసీల్దార్ నరేష్ కు తెలిపారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేద్రం ను నీరు తాగి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ వెంట తహసీల్దార్ దేవదాస్ , గిర్దవర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కార్మిక వర్గం కాపాడుకోవాలి

- కార్మిక చట్టాలను తుంగలో తొక్కిన మోదీ ప్రభుత్వం
- బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టదాం..
- సెమినార్‌లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

నవతెలంగాణ-పటాన్‌చెరు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కార్మిక వర్గం కాపాడుకోవాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ పిలుపు నిచ్చారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని ఐలభవన్‌లో సీఐటీయూ పటాన్‌చెరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం-అంబేద్కర్-కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.రాజయ్య అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఈ సెమినార్‌ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం కృషి చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై దాడిని మరింత తీవ్రతరం చేసిందని మండిపడ్డారు. ఇందులో భాగంగానే కార్మిక చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కుతున్నదన్నారు. అందులో భాగంగానే 29 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి పార్లమెంట్లో ఆమోదింప చేసుకొని అమలుకు ప్రయత్నం చేస్తుందన్నారు. భారతదేశంలో ఉన్న అన్ని కులాలు, మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని తెలిపారు. రాజ్యాంగాన్ని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం మార్చడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పార్లమెంటులో 400 సీట్లు సాధించి ఏకపక్షంగా రాజ్యాంగాన్ని మార్చడం కోసం అనేక సందర్భాల్లో బీజేపీ అగ్రనాయకత్వం మాట్లాడిన మాటలే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు అన్నారు. ప్రస్తుతం మన దేశ రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని, అయోధ్యలోని రామాలయ నిర్మాణాన్ని ఎల్ అండ్ టి, టాటా లాంటి సంస్థలు నిర్మించాయని, అలాంటి శక్తులకు బీజేపీ వత్తాసు పలుకుతుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్యన కులాలు, మతాల మధ్యన చిచ్చు పెడుతుందని చెప్పారు. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను హరిస్తున్న సమయంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఎంతో ఉందని ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ, మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే ఐక్యం చేయడం కోసం ఈ నెల ఆరవ తేదీ నుంచి 14వ తేదీ వరకు సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే, విమల రణదీవే, మహాత్మ జ్యోతిబాపూలే, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సామాజిక న్యాయ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో ఉన్న 40 కోట్ల మంది కార్మిక వర్గం ఆలోచించాలన్నారు. భవిష్యత్తులో జరిగే అన్ని పోరాటాల్లో కార్మిక వర్గం బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగారెడ్డి, బి నాగేశ్వరరావు, ఎన్ శ్రీనివాసరావు, శాంత కుమార్, అనంతరావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు, బంగారాజు, రామకృష్ణ, శ్రీనివాస్, జయరాం, ఆనంద్, రాజు, యాక రామచంద్రమూర్తి, కార్మికులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

నవతెలంగాణ-ఝరాసంగం



ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఎంపీడీవో సుధాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు బేస్ మెట్ స్థాయిలో నిర్మాణాలను ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులు మహిళా సంఘ సభ్యులు అయి ఉండి ఉంటే అలాంటి వారికి స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయాలని, అంతేకాకుండా బ్యాంకు నుంచి రుణం అందించాలని బ్యాంకు మేనేజర్ ను విన్నవించడం జరిగిందన్నారు. గ్రామంలో ఇప్పటికే కొందరు బేస్మెంట్ స్థాయి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం టిక్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని హౌసింగ్ పీడీ చలపతిరావు అన్నారు. గురువారం మొగుడంపల్లి మండలంలోని జాంకార్బోలి తండాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. పనులను వేగవతం చేయండి నాణ్యత ప్రమాణాలను పాటించాలి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ మాధవరెడ్డి, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, అందులో భాగంగానే 2 నెలలైనా ఉపాధి బకాయిలు ఇవ్వడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు అన్నారు. గురువారం సంగారెడ్డి మండల పరిధిలో గల నాగపూర్, ఇరిగిపల్లి, కలబ్‌గూరు గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను వారు సందర్శించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎం.నర్సిములు మాట్లాడుతూ.. నూటికి 80 శాతంగా ఉన్నటువంటి పేదలకు ఉపాధి హామీ చట్టం చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాదీ హామీ చట్టం నీరుగారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడ నటువంటి పేదలు మండుటెండలో ఉపాధిహామీ పనులను చేస్తుంటే రెండు నెలలైనా ఎందుకు ఉపాధి డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు లేకపోవడంతో దెబ్బలు తగిలితే మట్టిని పూసుకుని పనిచేస్తున్నారని, మెడికల్ కిట్లను వెంటనే సరఫరా చేయాలన్నారు. ప్రతి వారం ఉపాధి డబ్బులు వచ్చేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని,లేనియెడల కూలీల కోపాగ్నికి గురికావాల్సి వస్తుందన్నారు. ఉపాధి హామీ రక్షణకై ఈనెల 15న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాలు కళ్ళు తెరిచేలా చేయాలని పిలుపునిచ్చారు. జి.జయరాజు మాట్లాడుతూ.. 2005లో యూపీఏ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఇవ్వడంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సాధించుకోవడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీని నిర్వీర్యం చేయాలని చూస్తే సీపీఐ(ఎం) పార్టీ పార్లమెంట్లో పార్లమెంటు సభ్యులు, బయట పార్టీ నాయకత్వం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తూ ఉపాధి హామీని కాపాడుకుంటూ వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి రూ.23 వేల కోట్ల బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేసి కూలీలకు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే ఏప్రిల్15న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు సీపీపీ(ఎం) పార్టీ సంపూర్ణమైన మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, రాజకుమార్, లక్ష్మీ, మంగమ్మా, శ్రీనివాస్, రాము, జగదాంబ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ఉత్సాహభరితంగా థాంక్స్ గీవింగ్ వేడుక

- అధ్యాపకులను సత్కరించి, కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

నవతెలంగాణ-పటాన్‌చెరు





గీతం యూనివర్సిటీలో 'థాంక్స్ గీవింగ్' వేడుకను ఉత్సాహభరితంగా ఈఈసీఈ విద్యార్థులు నిర్వహించారు. ఈ వేడుకలో నాలుగేళ్ల పాటు విద్యాబుద్ధులను నేర్పించిన అధ్యాపకులను విద్యార్థులు సత్కరించి, కృతజ్ఞత తెలియజేనారు. ఈ వేడుకను గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగంలో ఆధ్వర్యంలో ఈఈసీఈ విభాగం 2021-25 గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులు తమ అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసే కార్యక్రమాన్ని 'థ్యాంక్స్ గివింగ్' పేరిట వేడుకగా గురువారం నిర్వహించారు. విద్యార్థులు, మెంటర్ల మధ్య శాశ్వత బంధాన్ని జరుపుకోవడానికి ఇది అర్థవంతమైన వేడుకగా తోడ్పడడమే గాక, వారి మధ్య స్నేహం, ప్రశంసల స్ఫూర్తిని పెంపొందించాయి. ఈ వేడుకలో భాగంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు, ఆకర్షణీయమైన ముఖాముఖి కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించి, అధ్యాపకుల ప్రశంసలు పొందారు. ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి మాట్లాడుతూ.. గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యార్థుల నాలుగేళ్ల ప్రయాణం, గీతంలోని అత్యాధునిక మౌలిక సదుపాయాలను వినియోగించుకుని వారు ఎదిగిన తీరు, సాంకేతికత ప్రదర్శనల ద్వారా వారి ప్రతిభను చాటిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. పట్టభద్ర విద్య పూర్తిచేసుకుని బయటకు వెళుతున్న విద్యార్థులు భవిష్యత్తు బంగారుమయం కావాలని, వారు ఉజ్వలంగా రాణించాలని ఆమె అభిలషించారు. నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ , మార్పుకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక తపై ఎల్లవేళలా పట్టుసాధించాలని పలువురు అధ్యాపకులు సూచించారు. వారి మధురమైన జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. వారి మాటల్లో జ్ఞానం, ప్రోత్సాహం, నిజమైన ఆప్యాయత ప్రతిధ్వనించాయి. కృతజ్ఞతా పూర్వకంగా చిరకాలం జ్ఞాపకం ఉండేలా కుండీల్లో నాటిన మొక్కలను అధ్యాపకులకు విద్యార్థులు బహుకరించి, వృద్ధి, స్థిరత్వం, శాశ్వత గురువు-బోధకుడి సంబంధాన్ని చాటుకున్నారు. అర్థవంతమైన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సమష్టి కృషితో దానిని విజయవంతం చేసిన విద్యార్థులను అధ్యాపకులు ప్రశంసించారు. ఇవన్నీ కలగలసి, బహుకాలం గుర్తుండిపోయే సముచిత వీడ్కోలుగా నిలిచిపోయాయి.

శ్రామిక మహిళ హక్కుల సమస్యలపై ఉద్యమించిన కామ్రేడ్ విమల రణదీవే

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి



శ్రామిక మహిళ హక్కుల సమస్యలపై ఉద్యమించిన నాయకురాలు కామ్రేడ్ విమల రణదీవే అని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు అన్నారు. గురువారం కామ్రేడ్ విమల రణదీవే జయంతిని సంగారెడ్డిలోని సుందరయ్య భవన్ సీఐటీయూ ఆఫీస్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి. మల్లేష్ మాట్లాడుతూ.. కామ్రేడ్ విమల రణదీవే 1915 ఎప్పుడు 10 మహారాష్ట్రలోని మధ్యతరగతి కుటుంబంలో జన్మించారని, చిన్న వయస్సు లోనే జాతీయవాద ఉద్యమం పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ సేవాదళ్ వాలంటీర్ గా చేరారన్నారు. 1930లో గాంధీజీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఒక విదేశీ వస్త్ర దుకాణం ముందు పికెటింగ్ చేస్తున్న విమల రణదీవేను బ్రిటిష్ పోలీసులు అరెస్టు చేశారని మీకు రాజకీయాల గురించి తెలిసే వయసు కాదు అందువల్ల క్షమాపణ చెప్తే మిమ్మల్ని వదిలేస్తామని అడుగుతే నేను దేనికైనా సిద్ధమే క్షమాపణ చెప్పను దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేస్తానని, కార్మిక మహిళా హక్కులపై ఉద్యమిస్తామని అన్న వ్యక్తి అని అన్నారు. మహిళల కోసం పోరాడిన వ్యక్తి. అంగన్వాడీ కార్మికులను కదిలించడంలో సంఘటితం చేయడంలో ఆమె కృషి చాలా ఉందని అన్నారు. అనేక పోరాటాల్లో చిరుగ్గా పాల్గొన్న వ్యక్తి అని అన్నారు. కార్మికులు ప్రజలు మహిళల సమస్యలన్నీ పోరాడిన వ్యక్తులు రణదీవే అని అన్నారు. ఆమె చూపిన బాటలో ప్రయాణిస్తూ శ్రామిక మహిళల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, బాలరాజ్, షఫీ, తాజుద్దీన్, శ్రీనివాస్, రామకృష్ణ, గౌస్, దత్తు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ మహా ర్యాలీకి ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-సంగారెడ్డి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న మహా ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మెన్ అనంతయ్య, వైస్ చైర్మెన్ అశోక్, ప్రేమానందం, విజయరావు, నందకిషోర్, నర్సింహులు, కసిని శ్రీకాంత్, కాసాల బుచ్చిరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలి

- మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

నవతెలంగాణ-చౌటకూర్, కంది



మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని కుల, వివక్ష అంటరానితనం రూపుమాపేందుకు పోరాటాలు నిర్వహించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. చౌటకూర్ మండలం ఎటిగడ్డ లింగంపల్లి గ్రామంలో, కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సామాజిక చైతన్యం కార్యక్రమం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే ఏప్రిల్ 11, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14 జయంతుల వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందిన ఏ రోజుల్లో కులవివక్ష, అంటరానితనం కొనసాగుతుందన్నారు. ప్రపంచంలో ఎక్కడలేని దుర్మార్గమైన వ్యవస్థ సాటి మనిషిని పశువుల కంటే హీనంగా చూసే కుల వ్యవస్థని అన్నారు. దీనిని రూపుమాపేందుకు అంబేద్కర్ పూలే జీవితాంతం పోరాడారన్నారు. అందుకు కేవీపీఎస్ ఏప్రిల్ మహనీయుల మాసంలో ప్రతిఘటన పోరాటాలు పిలుపునిచ్చిందని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. అనేక గ్రామాల్లో నేటికీ గుడిలోకి దళితులను రానివ్వట్లేదని పండగలు పబ్బాల సందర్భంగా కుల వివక్ష పాటిస్తున్నారన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా అవి పెత్తందారులకు చుట్టాలుగా మారినాయని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రిజర్వేషన్లపై పెద్ద ఎత్తున దాడి జరుగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు ఎం.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు గంగారాం, సీఐటీయూ జిల్లా నాయకులు కే. సురేష్, శ్రీహరి, సదానందం, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగ వాతావరణంలో నిర్వహించబోతున్నట్లు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన పట్టణ ,మండల నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేకత ఉంది..ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు అని అన్నారు. కేసీఆర్ సీఎం కావాలి ప్రజలు అందరూ నిండు మనసుతో ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మెన్‌లు కాసాల బుచ్చిరెడ్డి విజేందర్ రెడ్డి, టీఎన్జీవోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, నాయకులు శివరాజ్ పాటిల్ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి ,విఠల్ ,మాజీ జడ్పీటీసీలు కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్ , డా. శ్రీహరి పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ పార్టీ ఈనెల 27న నిర్వహించబోతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాణిక్యరావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు అన్నారు. వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన గోడ పత్రికను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు 5 వేలకు పైగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళుతున్నారన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని, పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్‌గా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజల భవిష్యత్ గురించి దిశా నిర్దేశం చేయనున్నారన్నారు., బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి ఆత్మ చైర్మెన్ విజయ్ కుమార్,మాజి జడ్పీటీసీ స్వప్న భాస్కర్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,పాక్స్ చైర్మెన్ మచ్చెందర్,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కృషితో సీఎంఆర్ఎఫ్ మంజూరు

నవతెలంగాణ-జహీరాబాద్

బాధితుల పట్ల ఎంపీ సురేష్ షెట్కార్ కృషి అభినందనీయం మహమ్మద్ అయూబ్ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్య నగర్‌కు చెందిన అరవింద గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొంది ఆర్థికంగా బలహీనంగా అయినారు. దీంతో వారి కుటుంబ సభ్యులు కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపీ సురేష్ షెట్కార్‌ను విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.60 వేలు మంజూరు చేయించారని మహమ్మద్ అయూబ్ తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాధితులు ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సరఫరాను తొలగించిన అధికారులు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

స్పందన

హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పారిశ్రామిక శిక్షణ కేంద్రానికి కరెంటు మీటర్ లేకుండానే ఓ కాంట్రాక్టర్ రాజకీయ అండదండలతో విద్యుత్ వినియోగిస్తున్నాడని వార్తకు విద్యుత్ శాఖ ఏడి మోహన్ బాబు, మండల ట్రాన్స్ కో ఏ ఈ వినోద్ చౌదరి లు స్పందించారు. అక్రమంగా వినియోగిస్తున్న కరెంటును అధికారులు తొలగించారు.ఈ విషయమై మండల ట్రాన్స్ కో ఏ ఈ నవీన్ చౌదరి మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న రెండు ట్రాన్స్ ఫార్మర్ల నుండి విద్యుత్ కలెక్షన్ తొలగించడం, ప్రభుత్వ నిబంధన ప్రకారం కాంట్రాక్టర్‌కు జరిమానా కోసం పంపడం జరిగిందన్నారు.



అక్రమ ఇటుక బట్టీలను ఆపండి

- ఎలాంటి అనుమతులు లేకుండా నడపడానికి వీల్లేదు
- ఆర్ఐ సునీల్ చౌహాన్

నవతెలంగాణ-చిలిపిచేడ్

స్పందన



అసైన్డ్ భూముల్లో అక్రమ ఇటుక బట్టీలు నవతెలంగాణ ఏప్రిల్ 8న ప్రచురించగా స్పందించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ చౌహాన్ బుధవారం చిలిపిచేడ్ మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామ శివారులో ఉన్న అక్రమ ఇటుక బట్టీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అనుమతులు లేకుండా బట్టీలు పరంబోకు భూములలో నడపడానికి వీల్లేదని, ఇటుక బట్టీల యజమానులతో అన్నారు. ఇలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని వెంటనే మూసివేయాలని హెచ్చరించారు. అక్రమంగా నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

ఘనపురం ప్రాజెక్టు ఎత్తుకు మోక్షం ఎప్పుడు?..

- ఎత్తు పెంపు ప్రతిపాదనలే
- ఎనిమిదేళ్లయినా విడుదల కాని నిధులు
- భూసేకరణ.. ముందుకెళ్లని పనులు
- రూ.43.64 కోట్ల నిధులు
- ప్రాజెక్ట్ ఎత్తు పెరిగితే 10 వేల ఎకరాలకు ప్రయోజనం

నవతెలంగాణ-పాపన్నపేట

రైతులకు కడుపు నింపే ఘనపురం ప్రాజెక్టుకు ఎత్తు పెంచడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడటం లేదు. ఏళ్ల గడుస్తున్నా ఎత్తు పెంపు, లైనింగ్ పనులు పూర్తి కావడం లేదు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు స్వయంగా ఘనపురం ప్రాజెక్ట్ ఏరియల్ సర్వే నిర్వహించి, ఆనకట్ట ఎత్తు పెంపు కోసం మంజూరు చేసిన రూ.43.64 కోట్ల నిధులకుగాను రూ.23.50 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. దీంతో భూసేకరణ ఆగిపోయింది. ఎనిమిదేళ్ల గడిచినా పనులు ముందుకు సాగడం లేదు. ఎత్తు పెరిగితే నీటి నిల్వ సామర్థ్యం 0.3 టీంఎసీలకు చేరి మరో 10 వేల ఎకరాలకు సాగునీరు అంద నుంది. ఫతేనగర్, మహబూబ్ నహర్ కెనాళ్ల లైనింగ్ కోసం 2022లో రూ.50.32 కోట్లు మంజూరయ్యాయి. కాని ఇంత వరకు 50 శాతం పనులే పూర్తయ్యాయి.

1905లో ప్రాజెక్టు నిర్మాణం..

కరువు ప్రాంతాల ప్రజల జీవితాలలో సిరుల పంటలు పండించాలని ఆశయంతో 1905లో నిజాం ప్రభువు నిర్మించిన ఘనపురం ప్రాజెక్టు 120 ఏళ్లు దాటినా మరమ్మతులకు నోచుకోవడం లేదు. మంజీరా నదిపై 0.3 టీఎం సీల నీటి నిల్వ సామర్థ్యంతో 21,165 ఎకరాల సాగు లక్ష్యంతో ప్రాజెక్టును నిర్మించారు. ఆనకట్ట పొడవు 725 మీటర్లు కాగా ఇరు వైపులా ఫతేన హర్, మహబూబ్ నహర్ కాలువలు ఉన్నాయి. మట్టి పూడిక తీయకపోవడంతో నీటి నిల్వసామర్థ్యం 0.135కు పడిపోయింది. దీంతో సిం గూరు నుంచి నీరు విడుదలచేసినప్పుడల్లా .. నీరు వృథా అవుతోంది.

ఎత్తు పెంపునకు, లైనింగ్ నిధులు మంజూరు

2014లో హెలికాప్టర్లో ఏరియల్ సర్వే నిర్వహించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు. ఆనకట్ట ఎత్తు పెంపు కోసం రూ.43.64 కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతం 462.775 మీటర్ల ఎత్తు ఉన్న ఆనకట్టను 1.725 మీటర్లు పెంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఎత్తు పెంపు వల్ల కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్, పాపన్నపేట మం డలంలోని నాగ్సాన్ పల్లి, కొడుపాక, చిత్రియాల్ గ్రామాలకు చెందిన 191.14 ఎకరాల భూమి నీట మునుగుతోంది. వీరికి రూ.13.10 కోట్ల పరిహారం చెల్లించాల్సిఉండగా,



ఇందులో రూ.5 కోట్లు రైతు లకు చెల్లించారు. మరో రూ.8.10 కోట్లు విడుదల కావాల్సి ఉంది. ఎత్తు పెంపులో భాగంగా ఆనకట్ట పొడవునా యాప్రాన్ పనులు చేశారు. ఈ మేరకు రూ.18.50 కోట్లు చెల్లించారు. 2017 చివరలో పనులు నిలిచిపోయాయి. అధికారులు ప్రతి ఏటా ప్రతిపాదనలు పంపుతున్నా, ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదు. అలాగే మహబూబ్ నహర్, ఫతేనహర్ కెనాల్ లైనింగ్ కోసం 2022లో రూ.50.32 కోట్లు మంజూరయ్యాయి.

సుమారు 25 కి.మీ లైనింగ్ కావాలి. మూడేళ్లలో 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఏటా పంటలకు నీరు వదులుతుండటంతో పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా ఘనపురం ప్రాజెక్ట్ ఎత్తు పెంచి మరమ్మతులు చేసి అదనంగా పంట పండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్య తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ఫైల్

ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది హవేలీ ఘనపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణంలోని ఔరంగాబాద్ కు చెందిన ఆడేపు ధనరాజ్(25) మృతి చెందాడు. మృతుడు గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. తల్లిదండ్రులు బంధువుల ఇంటికి వెళ్ళడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులకు మనస్తాపం చెందిన యువకుడు ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఉదయం ఇంటికి వచ్చిన కుటుంబీకులకు దూలానికి వేలాడుతున్న మృతదేహం కనిపించింది. కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు.విషయం తెలుసుకున్న హవేలీ ఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య నాలుగు నెలల కుమారుడు ఉన్నాడు.

సమయస్ఫూర్తితో యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు

నవతెలంగాణ-శివ్వంపేట



కనిపించని నాలుగో సింహమేరా పోలీస్ అనేది నానుడి. కానీ ఇప్పుడు "కనిపిస్తూ ప్రాణాలు కాపాడేటోళ్లేరా" పోలీస్ అనే విదంగా కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతున్న యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు. సంఘటన మెదక్ జిల్లా మండలంలోని దేవమ్మగూడెం తండాలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవమ్మగూడ తాండకు చెందిన లున్సావత్ రాజు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా మద్యం సేవించి రాజు గొడవ చేస్తున్నాడని పోలీసులకు 100 కాల్ డయల్ చేయగా వెంటనే పోలీసు కానిస్టేబుళ్లు మహేందర్, విష్ణు గొడవ జరుగుతున్న చోటుకు వెళ్లగా రాజు ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుని ఉరి వేసుకుంటున్నాడని గ్రహించిన కానిస్టేబుళ్లు స్పందించి ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా రాజు ఉరి వేసుకుని కొన ఊపిరితో ఉండడాన్ని గ్రహించి అతన్ని కిందకు దించి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న రాజుకు సమయస్ఫూర్తితో వ్యవహరించి అతనికి కానిస్టేబుల్ మహేందర్ సీపీఆర్ చేసి వెంటనే తమ వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది. సంగారెడ్డి ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడని ఎస్ఐ తెలిపారు.

ఈదురు గాలులతో జోరు వాన బీభత్సం

-అకాల వర్షానికి నేల కోరిన ఇండ్లు మామిడి తోటలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో గురువారం మధ్యాహ్నం ఈదురు గాలులతో జోరు వాన బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బీభత్సంలో ఇండ్లపై నుంచి రేకులు, పూరి గుడిసెలు కూలిపోయాయి. మామిడి తోటలో ఉన్నటువంటి పండ్లు రాలిపోయాయి. మండలంలోని దిడిగి గ్రామంలో మహంకాళి గోపాల్ ఇల్లు కూలిపోయింది. ఇండ్ల పైకప్పులో ఉన్నటువంటి రేకులు ఊడి విద్యుత్ వైర్లపై పడడంతో మంటలు చెలరేగి విద్యుత్తు వైర్లు తెగిపడ్డాయి. వర్ష బీభత్సవానికి జరిగిన నష్టానికి అధికారులు అంచనా వేస్తున్నారు. ఝరాసంగం, రాయికోడ్ ,నేలకల్ , జహీరాబాద్ మండలాల్లో ఈదురుగాలుల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

అకాల వర్షం..అపార నష్టం



నవతెలంగాణ-కొండాపూర్

అకాల వర్షాలు రైతులకు అపార నష్టాన్ని కల్గించాయి. ఆరుగాలం కష్టపడి పని నుంచి పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి కోలుకోని దెబ్బ కొట్టింది. వర్షాలు ఈదురు గాలులతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు లబోదిబోమంటున్నారు. కొండాపూర్ మండలం భారీ ఈదురుగాలితో కలిగినా వర్షానికి జొన్న పంటలు, మామిడి, ఉల్లిగడ్డ పంటలు నేలకోరిగి రైతు అపార నష్టం కలిగిందని, రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉరుములు మెరుపులుతో వర్షం

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా, మనూర్ మండలాల కేంద్రాల్లతో పాటు మండలాల పరధిలోని గ్రామంలో గురువారం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురుసింది. దీంతో రైతులకు పంట నష్టం జరిగింది. చేతికి వచ్చిన జొన్న పంట నెల పలు అయింది. అదే విదంగా మామిడి కాయలు రాలిపోయాయి. గాలులు ఎక్కువ ఉండండం వల్ల రేకులు గుడిసెలు ఎగిరిపోయాయి. వర్షం భీభత్సానికి ఆయా గ్రామ ప్రజలు భయాందోళన చెందారు. పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం ఆడుకోవాలని రైతులు కోరుచున్నారు.



పిడుగుపాటుకు యువకుడి మృతి

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మండ లంలోని సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో అకాల వర్షం రావడం వల్ల కొండపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన సంతోష్ అనే యువకుడు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.





కోల్డ్ సెల్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- కార్మికుడికి రూ.20 లక్షల నష్టపరిహారం అందించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వస్తువులు కల్పించడంలో యాజమాన్యాలు పూర్తిగా విఫలమయ్యాయని టిసిసి తోటా కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని గాయాల పాలైన కార్మికుడికి రూ.20 లక్షల నష్టపరిహారం అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డి పల్లి పారిశ్రామిక ప్రాంతంలోని టిసిసి తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో గాయపడిన కార్మికుడి ఇంటికి వెళ్ళి కార్మికుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19వ తేదీన పరిశ్రమలో విధులు కొనసాగిస్తున్న కార్మికుడికి ప్రమాదం జరిగి చేతి వేళ్ళు కోల్పోవడం జరిగిందని ప్రమాదం జరిగిన వెంటనే యజమాన్యం హుటా హుటిన కార్మికుడిని హాస్పిటల్ కు తరలించి మెరిగైన వైద్యం అందించకుండా హాస్పిటల్ యాజమాన్యంతో కుమ్మక్కై నామమాత్రంగా వైద్యం చేయించి బలవంతంగా డిశ్చార్జ్ చేయించి ఇంటికి తరలించడం జరిగిందని తెలిపారు. బాల కార్మికుడు అని తెలిసి కూడా పరిశ్రమలు పనిచేయొచుకొన్న టి సీసీ తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే అనుభవం లేకున్నా పరిశ్రమలో యంత్రం వద్ద పని చేయించి చేతి వేళ్ళు కోల్పోవడానికి కారణమైన యజమాన్యంపై జిల్లా లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే యాజమాన్యం కార్మికుడికి మెరుగైన వైద్యాన్ని అందించి, కార్మికుడికి నష్ట పరిహారం అందించే విధంగా లేబర్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు . కంపెనీలో జరిగిన ప్రమాదంపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వెంటనే బాల కార్మికుల చేత పని చేయించిన టిసిసి తోట కోల్డ్ సేల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించి చైల్డ్ లేబర్ అధికారులు యజమాన్యం పై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . లేనిపక్షంలో కంపెనీ ముందు పెద్ద ఎత్తున సిఐటియూ ఆధ్వర్యంలో కంపెనీ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సిగ్గుచేటు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

నవతెలంగాణ-నర్సాపూర్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ.50 లు పెంచడాన్ని, పెట్రోల్, డీజిల్ పై ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని విధించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సాధారణ సబ్సిడీ ఇతర కేటగిర్లకు చెందిన రెండు రకాల సింగారులో రూ.50లకు చొప్పున పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పేద ప్రజలపై భారం మోపడమేనన్నారు. దీంతో ప్రజలపై దాదాపు రూ.7వేల కోట్ల భారం పడుతుందని పైగా పెట్రోల్ డీజిల్ పై రూ.32,000 కోట్ల ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం దారుణమన ఆయన మండిపడ్డారు. ఇప్పటికే ప్రజల జీవితాలు భారంగా మారాయని, తాజాగా గ్యాజర్ల పెంపుతో తీవ్రమైన ప్రభావం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా చమురు గ్యాస్ ధరలు తగిన నేపథ్యంలో ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించడానికి బదులుగా ప్రభుత్వం అదనంగా భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలి

నవతెలంగాణ- కౌడిపల్లి



మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ కౌడిపల్లి రైతులు ధాన్యంలో తీమశాతం 17 ఉండేలా చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ సూచించారు గురువారం మండల పరిధి వెల్మకన్న గ్రామంలో వరి కోసే పంట పొలాలను ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించారు దీనిలో భాగంగా హార్వెస్టర్ డ్రైవర్ కు ఆర్ పి ఎం 18-20 ఉండేలాగా చూడాలని, బ్లోయార్ ఆన్ లో ఉంచాలని మరియు బి 2 గేర్ లో హార్వెస్టర్ నడపాలని హార్వెస్టర్ డ్రైవర్ కు సూచించారు. రైతులకు తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలని, కోత సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు,నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలపారు. ఈ కార్యక్రమంలో ఏవో స్వప్న , ఏ ఈ ఓ సాహితి, రైతులు పాల్గొన్నారు.

రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

- మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్

నవతెలంగాణ-శివ్వంపేట



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన భారత రాష్ట్ర సమితి రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అధ్యక్షతన ఈనెల 27న జరుగనున్న పార్టీ రజతోత్సవ వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సూచనల మేరకు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సారథ్యంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఊరురా పార్టీ ప్రతినిధులు, నాయకుల ఆహ్వానం కోసం గోడలపై పెయింటింగ్, రైటింగ్‌లను మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయించిన బీఆర్ఎస్ రథసారథి పాల్గొననున్న రజతోత్సవ వేడుకలకు మండలం నుంచి గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు కన్నారు దుర్గేష్, పూల అర్జున్, పాల్గొన్నారు.

అంధకారం నుంచి కాపాడాలని ఎంపీడీవోకు వినతి



నవతెలంగాణ-కౌడిపల్లి: మండల కేంద్రంలోని మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి 765 డి పై విద్యుత్ లైట్లు వెలగక అంధకారంలో గ్రామస్తులు సమస్యలు ఎదుర్కొంటున్నా రని గ్రామ కాంగ్రెస్ యువజన నాయ కులు కౌడ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. గత నాలుగు నెలలుగా స్ట్రీట్ లైట్లు వెలగకపోవడంతో జాతీయ రహదారి చీకటిగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని గ్రామస్తులు కౌడ శ్రీనివాస్ గుప్తా, ముఖేష్, సంజీవ్, జాకీ లు ఎంపీడీవో శ్రీనివాస్ కు విన్నవించారు. పలుమార్లు విద్యుత్ దీపాలు వెలగడం లేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదన్నారు. రాత్రి సమయంలో రోడ్డుపైకి వెళ్లాలంటేనే పాదాచారులు, వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. దీనికి తోడు ఇండ్లలో ఉన్న వారు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాలంటే దొంగతనాలతో భయాందోళనకు గురవుతున్నారు. మండల సమస్యలు పట్టించుకోక నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్ట్రీట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బీవీఆర్ఐటీలో జాతీయ స్థాయి టెక్నికల్ పేస్టు సదస్సు





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి పేస్ట్ ప్రోమోతిన్ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మొదటి రోజు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ హాజరై మాట్లాడారు ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ సదస్సులు ఎంతో దోహదపడుతాయన్నారు. విద్యార్థుల విజ్ఞానాన్ని ఉత్తమ ఆలోచనలను వృత్తి నైపుణ్య సాంకేతికతలను మార్చుని ప్రేరేపించే టెక్నికల్ పేస్ట్ ప్రమోతిన్ ద్వారా బయటకు తీస్తుందని తెలియజేశారు. కళాశాల డీన్ జగన్, డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలియజేశారు. వేమ ప్రోమోతిన్ కన్వీనర్ విష్ణు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక సదస్సుల ద్వారా విజ్ఞాన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడుతాయన్నారు. ఈ జాతీయ సదస్సుకు వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాలొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు , డిన్స్, ఫ్యాకల్టీ మెంబర్స్, కళాశాల అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ బాపి రాజు, ఏవో సురేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరానే లక్ష్యం

- పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ
- మెదక్ బాలనగర్ ప్రాంతంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం
- సన్న బియ్యం లబ్ధిదారుడు కత్రోత్ శివ ఇంట్లో సహపంతి భోజనం
- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు దాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని, పేదవారు సంతోషంగా కడుపునిండా భోజనం అందించాలని ఉద్దేశంతోనే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండల పరిధిలోని బాలనగర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, బాల్ నగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 13/11 కెవి సబ్ స్టేషన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు.పేద, ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు.మా ప్రభుత్వం పేదల ప్రభుత్వంని పేదల కోసం పరితపించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని ఉద్దేశ్యంతో వున్నారని తెలిపారు.అనంతరం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.అందులో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. భవిష్యత్‌లో విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ధ్యేయంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని శాసనసభ్యులు వెల్లడించారు.గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ న ప్రారంభించారు. సన్న బియ్యం లబ్ధిదారుడు కత్రోత్ శివ ఇంట్లో సహపంతి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ సీ శంకర్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, శ్రీనివాస్ చౌదరి, నాగరాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము పవన్,అధికారులు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చల్మెడలో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

నవతెలంగాణ -నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామ శివారులో నీ తిరుమల స్వామి ఆలయ భూమిలో 33 / 11 కెవి సబ్ స్టేషన్‌ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ చల్మెడ గ్రామ ప్రజలకు రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలనే ఉద్దేశంతో సబ్ స్టేషన్‌కు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని ధనిక పేద తారతమ్యాలు లేకుండా అందరూ సన్నబియ్యమే తినాలని ప్రభుత్వము రేషన్ షాపుల ద్వారా అందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. తిరుమల స్వామి ఆలయాన్ని కూడా త్వరలోనే అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దర్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎస్ ఇ శంకర్, డి ఈ లు గరుత్మంతా రాజు, చాంద్ పాషా, ఏడి ఆదయ్య , ఏఈ గణేష్, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రమేష్, పంజా మహేందర్ , మారుతి, వెంకటేష్ గౌడ్ , నజీరుద్దీన్, ముత్యం రెడ్డి, తుమ్మల రమేష్, కాకి రాజయ్య ,బాజ రమేష్, సత్యనారాయణ రెడ్డి, దేశెట్టి సిద్ధ రాములు, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమావత్ వినోద్ , మసూద్ ,రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, అందే స్వామి, బొమ్మెన మల్లేశం, లక్ష్మణ్, భూపతి రెడ్డి, రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని మరమ్మత్తులు చేయిస్తా

- శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ పైడి శ్రీధర్

నవతెలంగాణ-నర్సాపూర్

ఈనెల 14న జరుగునున్న అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ పాద ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ పైడి శ్రీధర్ గుప్తా అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహం అక్కడక్కడ డ్యామేజ్ కావడంతో డ్యామేజీలను మరమ్మత్తులు చేయించి అంబేద్కర్ విగ్రహానికి కలర్ వేయిస్తానని ఆయన అన్నారు. గ్రామాలలో లక్షల రూపాయలు వెచ్చించి దేవాలయాలు నిర్మిస్తున్నారు. తప్ప అందులో పూజలు చేయడం లేదని ఆయన అన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శుక్రవారం | 11 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఉపాధి హామీ కూలీలకు క్రమం తప్పకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి కోరారు. గురువారం గజ్వేల్ మండల్ కొమటిబండ ఉపాధి హామీ కూలీల క్షేత్ర పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలో పనిచేసిన కూలీలకు గత నాలుగు వారాల క్రితం చేసిన పనులకు వేతనాలు అందలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. వేసవి ఎండలు దంచికొడుతున్నందున ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందటం కోసం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ చేసిన ఎంపీడీఓ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ లక్ష్మప్ప గురువారం పంచాయతీ కార్యదర్శి చంద్రకళలో కలిసి తనిఖీ చేశారు.కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి,ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వర్క్ సైట్ ఫెసిలిటిస్ సౌకర్యాలు కల్పించారు.కూలీలకు తగు సూచనలు ఇచ్చారు. ఆయనతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింగరావు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

ఐకేపీ ఆధ్వర్యంలో గురువారం నంగునూరు మండలం గట్ల మల్యాల, ఖాతా గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ దళారీల వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500లు చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, గాండ్ల రమేశ్,బాగు శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు మద్ది నరేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు జరిగి రెండేళ్లకు వస్తున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడం విడ్డూరమన్నారు. మున్సిపాలిటీలో సిసి రోడ్లకు వెంటనే నిధులు మంజూరు చేసి, పూర్తి చేయాలన్నారు. అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి, రాజిరెడ్డిపల్లి, గుండన్నపల్లి, ముట్రాజ్ పల్లి, క్యాసారం తదితర గ్రామాల్లో అండర్ డ్రైనేజీ చేపట్టలేదని చేపట్టాలన్నారు.


రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండలంలోని అర్హులైన వారందరూ 'రాజీవ్ యువ వికాస పథకాన్ని' సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వీ.భాస్కర శర్మ కోరారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుదారుల ఫారాలను ఆయన పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడి ఎలాంటి సందేహాలున్నా హెల్ప్ డెస్క్‌లో సంప్రదించాలన్నారు. ఈ నెల 14 వరకు ఆన్లైన్ దరఖాస్తులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో ఎంపీఓ నరేందర్ రెడ్డి, బాసిత్, నరేష్, తదితరులున్నారు.

అంగన్వాడి సెంటర్స్‌లో పోషణ ఉత్సవాలలు



నవతెలంగాణ-సిద్ధిపేట

పోషణ ఉత్సవాలలో భాగంగా భారత్ నగర్‌లోని నాలుగు సెంటర్‌ల, డాగ్ బంగ్లా కంచరివాడ 2 అంగన్వాడి సెంటర్స్ ఆధ్వర్యంలో పరిశుభ్రత, పౌష్టిక ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీచర్లు సువర్ణ, భవాని, వనిత,శైలజ, నాగరాణి, నీరజలు శిశువులలో ఇన్ఫెక్షన్స్ నివారించడానికి చేతులు కడుక్కోవడం, పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల, తల్లులు, బాలింతలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు హనుమాన్ ఆలయంలో యజ్ఞం



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఆలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య, ఆధ్వర్యం లో హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా గాగిల్లాపూర్, గ్రామానికి చెందిన హనుమాన్ మాలా దీక్ష స్వాములు కొండగట్టు మాల విరమణ కోసం బయలుదేరారు. హనుమాన్ మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన గుర్రాల యాదగిరి (59), ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు చెక్కల నర్సింలు చెక్కల రాములు, అరకాల స్వామి, బాలనర్సయ్య , కొట్టాల మహేష్ , తదితరులున్నారు.

సీఎం ఆర్ఎఫ్ చెక్కు పేదలకు ఆర్థిక భరోసా



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న సీఎం ఆర్ఎఫ్ సహాయ నిధి నుంచి రాష్ట్ర ప్రజలకు అందించే డబ్బులు పేదలకు ఆర్థిక భరోసా కలిగిస్తుందని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన చింతకాయల దివ్యకు సీఎం సహాయ నిధి నుంచి రూ.60వేల మంజూరు కావడంతో గురువారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాపురెడ్డి, సతీష్ గౌడ్ తదితరులున్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

సిఎం సహాయ నిధి పేదల ప్రజలకు ఎంతో తోడ్పాటు అందిస్తుందని మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నగరం రాజుకు రూ.27 వేల సిఎం సహాయ నిధి చెక్కును అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కానుగుల లక్ష్మి కి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 13,500ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ గురువారం అందజేశారు. ఈ కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులు గౌడ్, గొల్లపల్లి ఆంజనేయులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు

నవతెలంగాణ-కొమురవెల్లి: మల్లికార్జున స్వామిని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జగదీశ్వర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యు లు పి మల్లయ్య, మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగాన్ని రక్షించడమే కాంగ్రెస్ లక్ష్యం







నవతెలంగాణ-మద్దూరు

భారత రాజ్యాంగాన్ని రక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూర్, మర్మముల, గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ ఆలేటి సిద్దిరాములు. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పద్మా రెడ్డి, రామడుగు బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ, వేణు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కాంగ్రెస్ పాదయాత్రలు కొనసాగుతున్నాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. గురువారం ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్‌ల పర్యవేక్షణలో ఖాతా, ఘనపూర్, సిద్దన్నపేట గ్రామాలలో పాదయాత్ర కొనసాగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్ యాదవ్,కొరెడ్ల వెంకట్ రెడ్డి, మల్లేశం, రాగుల మైసయ్య, వెంకటేశ్,బండారి రాజు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేశ్, రజినీకాంత్, ఘనపూర్ భాను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మండల అధ్యక్షులు అక్కం స్వామి అన్నారు. ఏఐసీసీ కమిటీ పిలుపుమేరకు గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కో- ఆర్డినేటర్ అనంతుల శ్రీను, మాజీ ఎంపీపీ గంధరి లత, నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగంపేట నుంచి ఎల్లారెడ్డి పేట, పెద్ద మాసన్ పల్లి మీదుగా బండారు పల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ సహకారంతో గాంధీజీ నాయకత్వంలో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకు వెళ్ళి రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, కుంభం బాల్ రెడ్డి, మెట్టు స్వామి, ఎన్నం భూపాల్ రెడ్డి, గంట రవీందర్, నారాయణరెడ్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించండి







నవతెలంగాణ- గజ్వేల్/రాయపోల్/

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు ఉద్యమకారులుగా ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్ అన్నారు. గజ్వేల్, రాయపోల్‌లలో అంబేద్కర్ చౌరస్తాలలో, చేర్యాల మండల కేంద్రంలో గురువారం తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 నుంచి 2014 వరకు రాష్ట్రం వచ్చేవరకు జర్నలిస్టులు కలం పోరాటమే కాకుండా ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. జర్నలిస్టులు రాసిన అనేక ప్రత్యేక కథనాల వల్లనే అప్పటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రం ప్రకటించిందని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిల బెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ ఈ సమ్మేళనంలో రూపొందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, జర్నలిస్ట్ నాయకులు ఆనంద్ రావు, చంద్రకాంత్ రెడ్డి, ప్రవీణ్, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు జర్నలిస్టులు మహమ్మద్ గౌస్, మన్నే గణేష్, కొంగరి శ్రీనివాస్, ఉషనగళ్ల నర్సింలు, ఇంద్రకరణ్, ప్రసాద్, మంకెన చంద్రారెడ్డి, జనార్దన్, బాలలింగం, విజయ్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి కలెక్టరేట్ కార్యాలయం పక్కనగల ఈవీఎం గోదాంను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చేయాలని సూచించారు.

అడిషనల్ కలెక్టర్‌కు బాలామృతం



నవతెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొడుకు రిశాన్ అగ్రవాల్ టిన్న పేరును కొండపాక సెక్టార్ శెలపు అంగన్వాడీ కేంద్రంలో గురువారం నమోదు చేసుకున్నారు. బాబు గ్రోత్ మానిటరింగ్ తీసుకున్నారు. మానిటరింగ్ కార్డు బాలామృతం సెక్టార్ సూపర్వైజర్ ఇందిరా, అంగన్వాడీ టీచర్ బాల లక్ష్మీ కలిసి అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి, మిరుదొడ్డి మండలాల్లో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారం భించారు. ఐకెపి ద్వారా అక్బర్ పేట భూంపల్లి కాజీపూర్ జంగాపల్లి వీర రెడ్డి పల్లి లక్ష్మీ నగర్ లింగుపల్లి అల్వాల అందే తదితర గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో సన్న ధాన్యం, దొడ్డు ధాన్యాన్ని విక్రయించడం జరుగు తుందని ఆయన తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయిం చకుండా గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. ఏ గ్రేడుకు రూ.2320 సాధారణంకు రూ.2300లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. సన్న వరి ధాన్యానికి అదనంగా క్వింటా ల్‌కు రూ.500ల బోనస్ అందించడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలను కల్పించాలని ఆయన తెలిపారు. నీరు నీడ తప్ప నిసరిగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దాకయ్య, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, సుకురి లింగం, వివో ఏ మహేష్, సీసీ దేవదాసు, శ్రీనివాస్, వైకుంఠం, బాలరాజు రైతులు జోగ్గారి భాస్కర్, రాజయ్య, యాదగిరి, నవీన్, మహేష్, వివో లీడర్లు వెంకటలక్ష్మి, శ్రీమతి ముత్యాలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు, పోషకాహారంతోనే ఆరోగ్యకర జీవితం

- సీపీపీఓ ఎల్లయ్య



నవతెలంగాణ-దుబ్బాక

ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి పోషక విలువలతో కూడిన ఆహారం, చిరుధాన్యాలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లయ్య కోరారు. బాలికల్లో రక్తహీనత నివారణకు ఆకుకూరలు, ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు."పోషణ పక్షం-2025" కార్యక్రమంలో భాగంగా గురువారం దుబ్బాక మండలం హబ్షీపూర్ లోని అంగన్వాడీ కేంద్రం - 2 లో నిర్వహించిన కార్యక్రమానికి సీడీపీఓ ఎల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఒక పూట సంపూర్ణ భోజనం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు.అనంతరం "సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణ- పోషణ లోపం ఏ ఊర్లో కనిపించకూడదు" అన్న నినాదాలతో అంగ న్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, గర్భిణీలు, బాలింతలతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదేశాల మేరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలకు తడి,పొడి చెత్తబుట్టలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, పంచాయతీ కార్యదర్శి వజ్ర, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాలరాజు,జ్యోతి,సెక్టార్ సూపర్వైజర్ రాజేశ్వరి,అంగన్వాడీ టీచర్లు, మంజుల, బాల్ లక్ష్మి,ఆశాలు లక్ష్మి, సుభద్ర, గర్భిణీలు బాలింతలు పలువు పాల్గొన్నారు.

చేతి శుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి





నవతెలంగాణ-మిరుదొడ్డి

చేతి శుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ఎంపీ ఓ జహీరుద్దీన్ పంచాయతీ కార్యదర్శి నరసింహులు, యాదగిరిలు అన్నారు. మండలంలోని చెప్యాల, లింగుపల్లి , అందే, మిరుదొడ్డి పలు గ్రామాల్లో చేతి శుభ్రతపై గ్రామంలోని గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తినే ముందు, తిన్న తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు చిన్నపిల్లలు ఇంటి చుట్టుపక్కల ఆడే చేతుల్లో అనేక రకాలైన క్రిములు కీటకాలు ఉంటాయని, వాటిని శుభ్రం చేసిన తర్వాతనే పిల్లలకు భోజనం అందించాలని సూచించారు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ అందిస్తున్న ఈ ఫస్ట్ ఆహారాన్ని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు అనురాధ సుజాత లక్ష్మి రమాదేవి, సత్తవ్వ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

పోషణపక్షం-2025 కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, అనేక వ్యాధులకు కారణమయ్యే చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడం పట్ల అవగాహన కార్యక్రమాన్ని కల్పించినట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప తెలిపారు. గురువారం దుబ్బాక మండలం రాజక్కపేట, రామక్కపేట గ్రామాల్లోని అంగన్వాడీ సెంటర్లలో 'హ్యాండ్ వాష్' ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు సత్యవతి,చైతన్య, ఏఎన్ఎం ధనలక్ష్మి,ఆశాలు రజిత, భాగ్యలక్ష్మి, వీవో లక్ష్మి,గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

జీపీఏ పద్దతిలోనే ఫలితాలను ప్రకటించాలి



నవతెలంగాణ-సిద్ధిపేట

పదవ తరగతి ఫలితాలను జీపీఏ పద్దతిలోనే ప్రకటించాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బిస్మాట్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కుల విధానం వల్ల కార్పొరేట్ పాఠశాలలకు లాభం చేకూరుతుందన్నారు. మార్కుల విధానం రద్దుచేసి పాత జిపిఏ విధానంలోనే 10 ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం నుండి పదవ తరగతి విద్యార్థులకు జీపీఏ పద్దతి ద్వారా విద్యాబోధన జరిగిందనీ, కానీ ప్రభుత్వం విద్యా సంవత్సరం చివరలో జిపిఏ పద్దతి రద్దు చేస్తూ, మార్కుల విధానంలో ఫలితాలను ఇస్తామని జీవో జారీ చేయడాన్ని ఖండిస్తున్నామని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బిస్మాట్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఫలితాల కోసం మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి జీపీఏ విధానంలో ఫలితాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ జిల్లా ప్రతినిధులు సంపత్ కుమార్, భగవాన్ రెడ్డి, బాలకృష్ణ, సికిందర్, పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు

- కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర ప్రభుత్వంలే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించిందని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం దుబ్బాకలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.2020 వ సంవత్సరంలో ప్రకటించిన ఎల్ఆర్ఎస్ కింద వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్న ఉద్దేశం తో ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు 25 శాతం రాయితీ కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈనెల 30 వ తేదీ వరకు గడువు ఉందని, ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఎకరానికి రూ 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట : చిన్న కోడూరు మండలంలో ఎల్లయ్య పల్లె, మాచాపూర్, చౌడారం, చిన్న కోడూరు, ఇబ్రహీం నగర్‌లో బుధవారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు వరి, మిర్చి, కీర , మొక్కజొన్న, కాకర తోట విపరీతంగా నష్టము వాటిల్లిందనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి అన్నారు. పంట పొలాలను తాను పరిశీలించానని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపో యిన రైతులకు ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

రైతుల అభ్యున్నతియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. వడ్ల కొనుగోలులో రైతుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. రైతుకు కావలసిన సదుపాయాలన్నీ కల్పిస్తామన్నారు. రైతు పండించే వడ్లను ఎటువంటి లోటు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. బోనస్ రూ. 500 రైతుకు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుప్పతి అంజి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్కారం యాదగిరి, ఏవో చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, పుల్ల కనకయ్య, ఫిరంగి ఆంజనేయులు, మేకల నరసింహులు, బాలకిషన్, నర్సింలు, గజ్వేల్ మహేష్, కర్నాల ముత్యాలు, హమాలి సంఘం సభ్యులు, చంద్రశేఖర్, సుధాకర్, అశోక్, మల్లేశం, కనకయ్య యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

వర్గల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సీఈవో జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన ప్రతిచోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. గ్రేడ్ వన్ ధాన్యానికి రూ 2320, సాధారణ రకానికి రూ 2300 మద్ద తు ధర దక్కనున్నట్లు తెలిపారు. అలాగే సన్న రకం ధాన్యా నికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటిం చినట్లు గుర్తు చేశారు. కాగా తునికి ఖల్సా, అంబర్ పేట, వేలూరు, నాచారం, మజీద్ పల్లి, నెంటూరు, మైలారం, పాములపర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని వివరించారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-గజ్వేల్



మిషన్ భగీరథ నీటి సరఫరాను పరిశీలన చేసినట్టు కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుతోపాటు ఇతర వార్డులో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు సరఫరా తగ్గుతుందని అయినా ప్రజలకు నీటి సమస్య రానివ్వమన్నారు. అదేవిధంగా డ్రైనేజీ క్లినిక్ స్లీపింగ్ డోర్ టు డోర్ కలెక్షన్ పరిశీలన చేశామని ఆయన తెలిపారు. శానిటేషన్ జవాన్లు చెత్త సేకరణ తడి పొడి చెత్త వేరువేరుగా చేయాలని అవగాహన కల్పించినట్టు ఆయన పేర్కొన్నారు. పరిధాల మొక్కలను వాటర్ ట్యాంకుల ద్వారా నీరును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యులు సహిన సమీర్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాస్టల్ వార్డెన్‌లకు సూచించారు. గురువారం ప్రభుత్వ ఎస్సి బాలికల కళాశాల వసతి గృహమును సందర్శించారు. స్టోర్ రూమ్, వసతి గృహములకు సరఫరా చేసే సరకులను, కూరగాయలను పరిశీలించారు, కూరగాయలు తాజాగా ఉండాలని సూచించినారు. మిల్లెట్ బిస్కెట్, నెయ్యి కూడా తప్పకుండా టెండర్ ద్వారా తెపించుకోవాలని సూచించినారు. వ్యాయామానికి జిమ్, నల్లా కనెక్షన్ ఒకటే ఉండుట వలన నీటిసమస్య ఉన్నదని, లైబ్రరీ బుక్స్ కావాలని హాస్టల్ విద్యార్థులకు కోరారు. మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడి వారం రోజులలో నల్లా బిగించాలని ఆదేశించినారు. అలాగే లైబ్రరీ బుక్స్ కూడా సమకూరుస్తామని విదార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ సి డి ఓ హమీద్, వసతి గృహ సంక్షేమ అధికారిణి శ్వేత, తహసిల్దార్ సలీం తదితరులు పాల్గొన్నారు.

డీలక్స్ బస్సులలో డిజిటల్ పేమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్ధిపేట నుండి జేబీఎస్‌కు నడిచే 10 డీలక్స్ బస్సులలో ఈ టీమ్స్ విత్ డిజిటల్ పేమెంట్ మిషన్స్ ప్రారంభించినట్లు సిద్ధిపేట బస్సు డిపో మేనేజర్ రఘు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఈ బస్సులలో డిజిటల్ పేమెంట్ చేయడానికి అవకాశం ఉన్నదని, ఈ సదుపాయం ద్వారా టికెట్ తీసుకుని ఆర్టీసీ బస్సులలో సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని ప్రయాణికులను కోరారు.

వడగండ్ల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఏవో

నవతెలంగాణ-చేర్యాల



మండల పరిధిలోని దానంపల్లి, అర్జున్ పట్ల, కమలాయపల్లి గ్రామాలలో బుధవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటలను గురువారం ఏఈఓ రేఖతో కలిసి మండల వ్యవసాయ శాఖ అధికారి భోగేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్ట శాతాన్ని అంచనా వేసి ప్రాథమిక రిపోర్టును ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.

సింహా వాహనంపై ఉత్సవమూర్తుల ఊరేగింపు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చక బృందం గురువారం ఉత్సవమూర్తులను సింహా వాహనంపై పురవీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు మంగళహరతులతో మొక్కులు చెల్లించుకుని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్, ఆలయ అర్చక బృందం సభ్యులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

నవతెలంగాణ-చేర్యాల

మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి జరిమానా విధించినట్లు చేర్యాల మున్సిఫ్ కోర్టు ఇంచార్జి జడ్జి ఏ.కృష్ణ తేజ్ గురువారం పేర్కొన్నారు. మద్యం సేవించి టూ వీలర్లు నడిపిన ముగ్గురికి రూ.1000 చొప్పున,మరో ముగ్గురికి రూ.4 వేల చొప్పున నలుగురికి రూ.5 వేల చొప్పున, ఫోర్ వీలరు నడిపిన ఒకరికి రూ.10 వేలు, ఒకరికి ఏడు రోజులు జైలు, జరిమాన విధించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని అలాంటి వ్యక్తులపై కఠిన శిక్షలు ఉంటాయని, వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు సోసైటి ఆధ్వర్యంలో అక్కెనపల్లి, కొండం రాజ్ పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను గురువారం చైర్మన్ కోల రమేశ్ గౌడ్ ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ..2320, రూ.2300లకు అమ్ముకొని రైతులు లాభ పడేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, రైతులు, వివిధ పార్టీల నాయకులు, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

నవతెలంగాణ-దుబ్బాక



ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు దేశ ప్రజలకు సమాన స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల కోఆర్డినేటర్ వెంగళరావు అన్నారు.ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ,జాతీయ అధ్యక్షులు మల్లికార్జున పిలుపుమేరకు దుబ్బాక నియోజకవర్గంలో జరుగుతున్న "జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర" గురువారం దుబ్బాక మండలం అచ్చుమాయిపల్లి,కమ్మరపల్లి,పెద్ద చీకోడ్ గ్రామాల్లో కొనసాగింది. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ స్మరించుకున్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ సమసమాజ స్థాపన కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండల అధ్యక్షులు ఏసురెడ్డి, కొంగర రవి, నరేందర్ రెడ్డి, యూ.రాజిరెడ్డి, పద్మయ్య, దేవేందర్, రాజులు, మంద శ్రీనివాస్,మాజీ సర్పంచ్లు జనార్దన్ రెడ్డి,రాజిరెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన ఆద్యను అభినందించిన సీపీ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న బోనాల ఆద్య ఐఎన్ఎస్ఓ ఎడ్యుకేషన్ ఇంగ్లీష్ టాలెంట్ సర్చ్ ఒలింపిడ్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. గోల్డ్ మెడల్ సాధించి మెరిట్ సర్టిఫికెట్, గోల్డ్ మెడల్, ట్యాబ్ సాధించగా గురువారం సీపీ డాక్టర్ బి అనురాధ అభినందించారు భవిష్యత్తులో మరిన్ని టాలెంట్ టెస్ట్ లలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు చదువు, క్రీడల విషయంలో పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆద్య తల్లిదండ్రులు మల్లేశ్, సంధ్యారాణి, స్కూల్ ప్రిన్సిపల్ హైమదుల్లా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన బోయిని శ్రీనివాస్


నవతెలంగాణ-మద్దూరు



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ను గాగిల్లాపూర్, మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, గురువారం కొమరవెల్లి, దేవస్థానం దగ్గర మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, మద్దూరు, మండల్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ తోడంగల భాస్కర్, తదితరులు ఉన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా బాలుడు మృతి

నవతెలంగాణ-కొండపాక





అదుపుతప్పి కారు బోల్తా పడి బాలుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలంలోని లకుడారం స్టేజ్ వద్ద రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గచ్చిబౌలి హైదరాబాదుకు చెందిన బాబి తన కుటుంబ సభ్యులతో కారులో వేములవాడకు వెళ్లి తిరిగి ఇంటికి వెళుండగా మార్గమధ్యంలో కుకునూర్ పల్లి మండలం లకుడారం గ్రామా శివారుకు రాగనే కారు అదపు తప్పి బోల్తా పడడంతో కారులో ఉన్న కార్తీక్(8) తీవ్ర గాయలు కాగ అంబులెన్స్ సహాయంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించొద్దు

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-మద్దూరు



రైతులు పండించిన పంట దళారులకు విక్రయించొద్దని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి కోరారు ఈ సందర్భంగా మద్దూరు, మండలంలోని నర్సాయపల్లి, గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు అధిక ప్రాధాన్యతనిస్తూ బోనస్ కూడా ప్రకటించిందని సన్న వడ్లు ఎవరు కూడా దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ వరిధాన్య కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ సైతం పొందాలని రైతులకు తెలిపారు. సెంటర్ చుట్టుపక్కల హార్వెస్టింగ్ అవుతున్న వరిదాన్య వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు. ధాన్యం తేమ శాతం రాగానే సన్న, దొడ్డు రకం వరి ధాన్యం లోడ్ చేసేటప్పుడు వేరువేరుగా ఏలాంటి పొరపాట్లు తావివ్వకుండా వరి ధాన్యం సాధ్యమైనంత వరకు సపరేట్ వాహనం లోనే లోడ్ చేయాలని సూచించారు. మిల్లర్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ధాన్యం తూకం లో ఎలాంటి పొరపాట్లు తావివ్వకుండా, తాలు తీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చెయ్యాలని ఆదేశించారు. సెంటర్లో గన్ని బ్యాగ్ లు, సుతిల్ ధారాలు, వేయింగ్ మిషన్స్, వేసవికాలం దృష్ట తాగునీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. అకాల వర్షం, వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పంటల ప్రాథమిక వివరాలను అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎంపీడీవో రామ్మోహన్, ఏవో రామకృష్ణ, ఏ ఈ ఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మే 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ
- సీఐటీయూ ఆధ్వర్యంలో "చలివేంద్రం" ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక : కేంద్రంలోని బీజేపీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ 'మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె'ను నిర్వహించ బోతున్నామని.. ఈ సమ్మెలో దుబ్బాక ప్రాంతంలోని అన్ని వర్గాల కార్మికులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ కోరారు. వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్టాండు ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గోపాల స్వామి, జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ లతో కలిసి ఆమె గురువారం ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని నీలకంఠ భవనంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయూ దుబ్బాక మండల సదస్సు' కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'కామ్రేడ్ విమల రణదీవే' జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. తన జీవితాంతం కార్మికుల ఉద్యమం కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర విమల రనదివేకు ఉన్నదని.. ముఖ్యంగా శ్రామిక మహిళల కొరకు సంఘాలు ఏర్పాటు చేసి పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. మొట్టమొదటగా మహిళల సమస్యలపైన పోరాడిందన్నారు.సీఐటీయూ కార్మికుల వేతనాల కొరకే కాకుండా విమల రణదీవే స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని.. అందులో భాగంగానే చలివేంద్రం ప్రారంభించామన్నారు. సీఐటీయూ దుబ్బాక మండల కమిటీని అభినందించారు. స్కీం వర్కర్లు అయిన ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన వర్కర్లు,వివిధ రంగాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లు అందరినీ కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, సీఐ టీయూ జిల్లా నాయకులు పీ.పద్మ, ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్మికులు శ్యామల, భారతమ్మ, శారద, సంతోష, మన్నెమ్మ, లత, యాదమ్మ, లక్ష్మి,శామవ్వ, లక్ష్మీనరసయ్య, సాజిద్, మల్లికార్జున్, బత్తుల రాజు, మెరుగు రాజు, మహేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
- కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్
- కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు



వతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిద్దిపేట జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం సిద్దిపేట కార్మిక కర్షక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం పూర్వమే ఎనిమిది గంటల పని విధానం చట్టం సాధించామని, కనీస వేతనం చట్టం, సమ్మె చేసే చట్టం, 29 రకాల కార్మిక చట్టాలను కార్మికుల ప్రయోజనం కోసం ఉంటే వాటిని సక్రమంగా అమలు చేయకపోగా పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి పెట్టుబడిదారి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక విధానాలని రూపొందించిందన్నారు. వాటి ఫలితంగా కార్మికులపై మరింత భారం వేయాలని చూస్తుందన్నారు. కార్మికుల నష్టం చేసే ఈ లేబర్ కోడలు వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాలు ఇప్పటికే పిలుపునిచ్చాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల అనగా ఇప్పటికే ఐదు శాతంగా ఉన్న పెట్టుబడిదారుల లాభం 70% గా పెరిగిందని, 50 శాతంగా ఉన్న ప్రజల ఆర్థిక స్థోమత కేవలం మూడు శాతానికే పడిపోయిందని ఇలాంటి విధానాల కారణంగా ఈ కాలంలోనే పేదరికం 17% పెరిగిందని ద్రవ్యాలబలం పెరుగుతున్న కారణంగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగి పేద కార్మిక వర్గ జీవితా లను అతలాకుతలం చేస్తున్నాయన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.కార్మికులకు ప్రయోజనాల కోసం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు గోపాలస్వామి ఏఐటీయూసి నాయకులు లక్ష్మణ్ బిఆర్టియు నాయకులు అరవింద్ మల్లేశం రవికుమార్ సంపత్ పాల్గొన్నారు.

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుంది

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి
- ఘనంగా డాక్టర్ సూర్య వర్మ జన్మదిన, ఆర్టిఏ మెంబర్ గా సన్మాన వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట



కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్‌గా నియమితులైన సూర్య వర్మ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై, సూర్యవర్మను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సూర్యవర్మ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు మెచ్చే పాలన కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ బలోపేతానికి డాక్టర్ సూర్య వర్మ చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఆర్టిఏ మెంబర్‌గా అవకాశం కల్పించిందన్నారు. ఆయన ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. సూర్య వర్మ మాట్లాడుతూ ఆర్టీఏ మెంబర్ గా తనకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, ఆర్టిఏ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు గజమాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చొప్పదండి చంద్రశేఖర్, షాబోధిన్, పద్మ రెడ్డి, కనకయ్య, మహిపాల్, మధు, స్రవంతి, సీతా బాలు, శ్రీనివాస్ గౌడ్, జిత్తు, తదితరులు పాల్గొన్నారు.

లోన్లు తీసుకొని డబ్బును స్వాహా చేసిన గ్రూప్ లీడర్‌లు!

- మోసం చేసి డబ్బులు వాడుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి.
- కలెక్టరేట్, రూరల్ పోలిస్ స్టేషన్ లలో పిర్యాదు చేసిన మహిళా సంఘం సభ్యులు.
- పుల్లూరు గ్రామంలో కనకదుర్గ మహిళ సంఘం గ్రూపు సభ్యులు అయోమయం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



తమ మహిళా గ్రూప్ సభ్యులకు తెలియకుండా గ్రూపు పేరుపై వచ్చిన డబ్బులను వాడుకున్న గ్రూపు లీడర్లపై చర్యలు తీసుకోవాలని పుల్లూరు గ్రామానికి చెందిన కనకదుర్గ మహిళా గ్రూప్ సభ్యులు అన్నారు. గురువారం గ్రామంలోని మహిళా సంఘం వద్ద తమను మోసం చేసి తీసుకున్న డబ్బులు అన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ, సీఏ లు, మహిళా సంఘం లీడర్లతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 ఏండ్లుగా తాము మహిళా సంఘం గ్రూపును నడిపించుకుంటున్నామని, కాగా గ్రూప్ పెద్ద లీడర్ గాంధారా రూపా, రెండవ లీడర్ కోలా రాజమణి లు తమకు తెలియకుండా నాలుగు సంవత్సరాల నుండి తమ పేర్లపై డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నారని, సిఏ ఉమా సైతం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. తమ పేర్లపై బ్యాంకులో శ్రీనిధి లోన్‌లో రూ.4.77 లక్షలు, వెలుగులో రూ.2.80 లక్షలు, సీసీలో రూ.3 లక్షల లోన్ తీసుకొని మోసం చేశారన్నారు. మొత్తంగా రూ.11 లక్షలను వాడుకున్నారన్నారు. విషయం తెలిసి తాము రిపోర్టు చూపించమని అడిగినా చూపించడం లేదని బుక్కు చూపించడం లేదని దీంతో తాము సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సీఏ ఉమాతో పాటు, గ్రూపు లీడర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఏపీఎం విజయ నిర్మలను వివరణ కోరగా కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖ అధికారులు రెండు మూడు రోజుల్లో గ్రామానికి వెళ్లి విచారణ చేస్తారని తెలిపారు.

ధాన్యాన్ని శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పాతూరు ఐ.కె.పి కొనుగోలు కేంద్రంలో తూర్పాల్ మిషన్‌లో వడ్లు పోసిన కలెక్టర్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా పరిశుభ్రం చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, మద్దతు ధర పొందాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. గురువారం మెదక్ మండలంలోని పాతూరులో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు ప్యాడి క్లీనర్ మిషన్‌లో వడ్లు పోసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు.జిల్లాలో రబీ సీజన్‌కుగాను 480 కొనుగోలు కేంద్రాల ద్వారా వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచామని, రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రపరచుకుని తేమ శాతం 17 ఉండేలా చూసుకుని విక్రయించిన ఎడల మద్దతు ధర లభిస్తుందని సూచించారు. తక్కువ టైంలోనే ధాన్యం డాడీ క్లీనర్స్ ద్వారా శుభ్రం చేయవచ్చని క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకోవడం జరిగిందని రైతులు ఇట్టి విషయాన్ని కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ధాన్యాన్ని శుభ్రపరుచుకోవాలి అన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, ఐకెపి మహిళలు ప్రసాద్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బర్డు ఫ్లూ సోకిన కోళ్లను గుంతలు తీసి పూడ్చివేస్తున్న అధికారులు

- బర్డు ఫ్లూ నివారణ కోసం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.
- జిల్లా పశు సంవర్ధక, పశు వైద్య శాఖ అధికారి అశోక్ కుమార్

నవతెలంగాణ-తొగుట



బర్డు ఫ్లూ నివారణ కోసం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని జిల్లా పశు సంవర్ధక, పశు వైద్య శాఖ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అధికారి ఫోన్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం కాన్గల్ గ్రామ సమీపంలో లేయార్ కోళ్ల ఫారంలో బర్డు ఫ్లూ నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. అధికారి తెలిపిన సమాచారం ప్రకారం కోళ్లను చంపి పూడ్చి పెట్టే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రెండవ రోజు వరకు 65 వేల కోళ్లను శడ్ల నుండి తీసి 5 మీటర్ల లోతు గొయ్యి తీసి కోళ్లను అందులో వేసి వాటిపై సున్నం చల్లి పూడ్చి వేశామని తెలి పారు. పశు వైద్య సిబ్బంది, లేబర్ సహకారం షెడ్‌లో ఉన్న కోళ్లను తీసివేస్తున్నామన్నారు. ఇందులో పాల్గొన్న వారికి ఎలాంటి వైరస్ చేయకుండా పీపీ కిట్లు గ్లౌజులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. వారికి వారం రోజులు సరిపడా మెడి సిన్ అందిస్తున్నామన్నారు. అన్ని జాగ్రత్తలు తీస్తూనే వాటిని తొలగించే పనిని పూర్తి చేస్తున్నామన్నారు. ఇంకా రెండు రోజుల వరక షెడ్‌లో ఉన్న కోళ్ళ పూర్తిగా తీసివేస్తామన్నారు. అనంతరం మూడు నాలుగు నెలల వరకు అందులో ఎలాంటి కోళ్లను వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. షెడ్‌లో ఉన్న వైరస్ పూర్తిగా పోవడానికి మందులు పిచికారి చేయాలని సూచించారు. ఇందులో పని చేసే వారికి తగు జాగ్రత్తలు తీసుకు నేందుకు వైద్య సిబ్బంది, ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవడానికి పోలీసులు ఇబ్బంది సహకారంతో ఈ కోళ్లను తీసివేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ కోళ్ల ఫారం కిలోమీటర్ పరిధిలో ఎలాంటి కోళ్ళ ఫారం లేకపోవడం మంచి విషయన్నారు. అలా ఉంటే మరింత ఇబ్బంది కలిగి ఉండేదని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో ఎక్కడ కూడా వైరస్ సోకినట్లు సమాచారం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న పశ్చిమగోదావరి జిల్లా శాఖలో పనిచేస్తున్న వారు పాల్గొన్నారని తెలిపారు.

ప్రజలపై భారం మోడీకి తగదు

- రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజలపై భారం మోపడం మోడీకి తగదని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి అన్నారు. పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా గజ్వేల్ పట్టణంలో మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ నిర్ణయాలు ప్రజలకు ఇబ్బందిగా మారినట్లు ఆమె అన్నారు. నిత్యవసర వస్తువులు, గ్యాస్ ఇతర ధరలను కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా చమురు ధరలు పెంచుతున్నారని ఆమె విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పెరుగుతున్న వస్తువుల చమురు ధరలు మోయలేక పోతున్నారన్నారు. బిజెపితో తెలంగాణకు అన్ని విధాల నష్టం జరుగుతుందని ఆమె ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆమె అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే దించాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేంద్రం ఇవ్వడం లేదని ఆ పైగా సన్న బియ్యం పంపిణీలో తమ వాట ఉందని బిజెపి నాయకులు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పిలుపుమేరకు. ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షులు అజార్, పట్టణ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు సహిన సమీర్, నాగరాజు, నాయకులు రమేష్ గౌడ్, జెక్కి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



జనగామ-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని గాంధీచౌరస్తా వద్ద నత్తనడకన సాగుతున్న బ్రిడ్జిని ర్మాణం పనులను గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి పనులు చేపట్టి చాన్నాళ్లు గడిచినా అర్ధాంతరంగా రోజులతరబడి నిలిపివేస్తుండటంతో దుమ్మూ, దూళి వెదజల్లుతూ ప్రజలు, ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. పనుల్లో జాప్యం కారణాలతో పాటు స్థానికులు, చుట్టు పక్కలవారు పడు తున్న ఇబ్బందులు అడిగితెలుసుకున్నారు. అనంతరం సంబందిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పనుల్లో జాప్యం జరుగుతుండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, నిర్లక్ష్యం తగదంటూ మందలించారు. కడవే రుగు, నాగపురి దారిలో నెలకొన్న ఇక్కట్లుతో పాటు స్థానిక కుడి చెరువుకువెళ్లే మార్గాలకు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారని అడిగారు. బ్రిడ్జితో పాటు రోడ్డునిర్మాణానికి సంబంధించిన మ్యాపులతో రావాలని సూచించారు.కాగా బ్రిడ్జి నిర్మాణం పనుల నేపథ్యంలో కడవేరుగు దారిలోని జనావాసాల కు తాగునీరు రావడం లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చగా తాగు నీరు సమస్య రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు

ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- నార్కటిక్స్ డాగ్స్ తో అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు
- యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నారాయణరావు పేట మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగా ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు .పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్(55), 7 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్.సి.ఆర్.పి పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్, మల్లేశం, రాజేశం, సర్కిల్ సిబ్బంది, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణ ప్రభుత్వ లక్ష్యం

- ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప

నవతెలంగాణ-నంగునూరు



మాతా శిశు సంరక్షణే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప అన్నారు. గురువారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలం జేపీ తాండా లోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఒక మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యేంతవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గర్భవతులకు బాలింతల ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా గర్భవతి అయినప్పటి నుంచి ఒక ప్రణాళిక తయారు చేసుకొని ప్రసవం అయ్యేంతవరకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కనక లక్ష్మి , అయా,బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండలంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. మండలంలోని మార్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రఫీద్ కూతురి వివాహ కార్యక్రమానికి , మండలంలోని జమ్లా తాండ మాజీ సర్పంచ్ బలరాం కుమారుని వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ సార్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, మాజీ ఎంపీటీసీలు సామెల్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, నారాయణ, గుర్రం శీను, నరసింహులు, కుమార్, గౌస్, తదితరులు, పాల్గొన్నారు.

చలో వరంగల్ పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల పరిధిలోని పోతుల బొగుడ గ్రామంలో తమ నివాస గృహంలో ఆందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కార్యకర్తలతో కలిసి ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లి రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసి సభ విజయవంతమే కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

కంది ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు అందజేత



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని లక్ష్మి నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం కంప్యూటర్లను హెచ్ఎం అనురాధకి అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన మసీద్ కూతురు వివాహ కార్యక్రమం గురువారం మార్డీ గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి జీఎంఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మెన్ గుర్రపు మచ్చేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బిపు బాలరాజ్, జీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, కాజా, బషీర్, సాబేర్ , తదితరులు, పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వై. నరోత్తం



నవతెలంగాణ-న్యాల్ కల్

రేజింతల్ గ్రామంలో జరిగిన శశికాంత్ రెడ్డి కుమార్తెల ప్రథమ జన్మదిన వేడుకల్లో టీఎస్ఎస్ సీసీడీసీ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సుభాష్ రెడ్డి, శశికిరణ్ రెడ్డి, సాయి చరణ్ రేడ్డి, వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,తిరుపతిరెడ్డి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, సామెల్, షఫియొద్దీన్,తదితరులు పాల్గొన్నారు..

యువ నాయకుని జన్మదిన వేడుకలో పలువురు



నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మండలం లోని కారస్ గుత్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు రోహన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ జిల్లా ప్రణాళిక సభ్యులు నగేష్ శెట్కార్, యువ నేత సాగర్ శెట్కార్, పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాహేర్ అలీ, నారాయణ రెడ్డి, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంశోల్లాపూర్‌లో సప్త భజన కార్యక్రమాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని శంశోల్లాపూర్ గ్రామంలో హనుమాన్ మందిర్ వద్ద సప్త భజన కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రజలు సుఖ సంతోషాలు ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, ఆలయాలు సప్త భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గ్రామ భక్తులు తెలిపారు. గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సప్త భజన భజన మండలి నిరంతరంగా కొనసాగుతుంది. భక్తి భావనతో ఏడు రోజులపాటు భక్తి పాటలు భజన కీర్తన ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటున్నాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నిత్యం అన్నదాన ప్రసాదాలు అందజేస్తున్నారు.

కార్యకర్తలను ఆదుకోవడమే నా లక్ష్యం



- ఎమ్మెలే మాణిక్‌రావు
- దిశెట్టి పాటిల్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలకు కష్టసుఖాల్లో, ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాల ఆదుకోవడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా యువ నాయకులు, జేకే కన్స్ట్రక్షన్ కంపెనీ చైర్మెన్ బొమ్మ దిశెట్టి పాటిల్‌ను ఎమ్మెల్యే మాణిక్యరావు, డీసీఎంఎస్ చైర్మెన్ ఘనంగా సన్మానించారు. ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేసుకొని పూర్తి స్థయిలో కోలుకొని క్యాంపు కార్యాలయానికి మొదటిసారి వచ్చిన దిశెట్టి పాటిల్‌ను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నటువంటి కార్యకర్తలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, గుండప్ప యాదవ్, నరసింహ గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, వెంకటేశం, యాకూబ్, భాస్కర్, సయ్యద్ మహిఉద్దీన్, మిథున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే

న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ స్వప్న భాస్కర్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు కలిసి కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకంక్షలు గురువారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మెన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మెన్ మచ్చేందర్,సీనియర్ నాయకులు నామ రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇషాన్ తేజ బర్త్‌డే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని మీర్ఖాన్ పేట గ్రామానికి చెందిన ఎస్సై నారాయణగంగమ్మ దంపతుల పెద్ద కుమారుడు అన్వేష్ నీలిమ దంపతుల కొడుకు ఇషాన్ తేజ జన్మదిన వేడుకను నారాయణఖేడ్ పట్టణంలోని హెచ్ఆర్ ప్యాలెస్‌లో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుక కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై చిన్నారుడిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ తనయులు శివరాంపల్లి రాజు డాక్టర్ ప్రవీణ్, ప్రముఖ రిపోర్ట్ ప్రవీణ్‌లతో కలిసి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఖేడ్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నారాయణ, సర్దార్ నాయక్, దస్తగిరి, ఎస్సై నారాయణ, ముప్పిడి పెద్ద సాయిలు, చాకలి ఎల్లయ్య, మౌలానా, బొక్క చిన్న సాయిలు, కుద్దూస్ పటేల్, గ్రామస్తులు ,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు, పాల్గొన్నారు.

హరీశ్‌రావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహారెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దళిత వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమర్కలను కుక్క తోకతో పోల్చి లక్షలాది దళిత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని, హరీశ్‌రావు వెంటనే వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలని బట్టి విక్రమార్కకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌లో సంబంధిత అధికారులకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థుల పైన అక్రమంగా కేసులు పెడితే కేసులు ఎత్తి వేయమని రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశిస్తే ఉపముఖ్యమంత్రి ఉపసంహరించు కుంటాడంట. తోక కుక్క నాడిస్తుందా లేక కుక్క తోక నాడిస్తుందా అర్థం కావడం లేదని బుధవారం జరిగిన సమావేశంలో హరీశ్‌రావు అనడం అత్యంత ఆక్షేపణీయమని, ఒక ప్రజా స్వామ్య దేశంలో కోట్లాది మంది ప్రజల చే ఎన్నుకోబడ్డ ఒక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లను కుక్క తోక తో పోల్చడం ఇది లక్షలాది మంది దళితుల ఆత్మ గౌరవాన్ని కించపర్చడమే నన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలపై మాజీ మంత్రి హరీశ్‌రావ్ చేసిన అహం పూరిత వ్యాక్యల పట్ల ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోక పోతే పటాన్‌చెరులో హరీశ్‌రావ్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అతిక్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, కాంగ్రెస్ నాయకులు అశోక్, సాయిలు, జాన్సన్, అక్షిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు వృత్తి ఎంతో గౌరవమైనది

- ప్రజా సమస్యలను అధికారులకు అందజేయడంలో వారి పాత్ర కీలకం
- ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్

నవతెలంగాణ-పుల్కల్



జర్నలిస్టు వృత్తి ఎంతో గౌరవమైనదని, ప్రజా సమస్యలను అనునిత్యం అధికారులకు అందజేయడంలో వారి పాత్ర కీలకమైనదని ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ అన్నారు. పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని ఆయా దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులు గురువారం మండల కేంద్రంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాటిల్ క్రాంతి కుమార్ హాజరై మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కొనియాడారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం ప్రజల బాగోగులు కోసం వార్త రూపంలో వార్తలు రాసి వారి సమస్యలను పరీక్షించే దిశగా విలేకరులు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పుల్కల్ ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శివరత్నం మాట్లాడుతూ.. అనునిత్యం విలేఖరి ప్రజా సమస్యలను వెతికి తీసి వార్త రూపంలో రాసి అట్టి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ ధ్యేయమన్నారు. ఇట్టి ప్రెస్ క్లబ్ ను ప్రతి ఒక్క రిపోర్టర్ అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం వార్తలు రాయాలని సూచించారు. అంతేకాకుండా ఎవరికి ఎలాంటి కష్టాలు వచ్చినా అనునిత్యం ప్రెస్ క్లబ్ సభ్యులు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్, పుల్కల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, పుల్కల్ మాజీ సర్పంచ్ మఠం సిద్దయ్య. సహకార సంఘం డైరెక్టర్ మహేష్ బాబు, విలేకరులు పాల్గొన్నారు

వేద పట్టభద్రునికి సన్మానం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



రాయికోడ్ మండల పరిధిలోని ఔరంగ నగర్ గ్రామానికి చెందిన మడుపతి శివశంకర్ స్వామి శ్రీశైలంలోని వేద పాఠశాలలో ఆరు ఏండ్లుగా వేదాంతంలో పట్టభద్రలుగా పట్టా పొందిన సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జునను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ గ్రామంలో ఇంతవరకు ఎవరు కూడా వేద పాఠశాలలో పట్టపొందిన వారు లేరు కావున శివశంకర్ వేదంలో ప్రావీణ్యం సంపాదించడం తమకు ఎంతో సంతోషమన్నారు. శివ శంకర్ స్వామి సేవలు తమ గ్రామానికి అందించాలని కోరుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వీరేందర్ పాటిల్, బి ఆర్ ఎస్ వి రాయికోడ్ మండల్ అధ్యక్షులు నరేష్ కుమార్, గ్రామ ప్రజలు పెద్దలు రాజేందర్ పటేల్, మచ్చుకురి నాగేశ్వర్ అంజయ్య నవీన్ ,ఇందు పాటిల్ , నారాయణ, బక్కయ్య ,బసవయ్య స్వామి ఇస్మాల్, అంజి ,కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి యాప్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-న్యాల్ కల్

రేషన్ కార్డులు నేటి నుంచి యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని ఉప తహసీల్దార్ రాజిరెడ్డి కార్యదర్శులకు ఆదేశించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీలకు రేషన్ కార్డులపై ముఖ్య సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నేటి నుంచి ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను యాప్ ద్వారా సెక్రటరీలు రేషన్ కార్డుల నమోదు చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు .అర్హులకు రేషన్ కార్డులు లోట్లు పాటు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డులు కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది బిక్షపతి, కార్యదర్శులు ధనరాజ్, సంతోష్, గాలయ్య స్వామి, వివేక్, పాండు, తదితరులున్నారు.

కురిసిన వర్షం.. నిలిచిన విద్యుత్

నవతెలంగాణ-న్యాల్ కల్

న్యాల్ కల్, టేకుర్, ముంగి, రేజింతల్, హద్నూర్, మిర్జాపూర్ (బి), పలు గ్రామాల్లో ఈదురుగాలుతో వర్షం మధ్యాహ్నం కురిసింది. కురిసిన వర్షం కారణంగా కొన్ని గ్రామాలకు గంటలపాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. వ్యాపారులు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఒకేసారిగా చల్లపడ్డ వాతావరణంతో ప్రజలు ఎండ వేడిమికి ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఈదురుగాలులు వస్తే విద్యుత్ సరఫరా తరచుగా నిలిచిపోవడం మండల ప్రజలు రైతులు మండిపడుతున్నారు.

బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు మానుకోవాలి

- రాజ్యాంగాన్ని రక్షించదానికి ప్రజలకు అవగాహన
- నిజాంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్

నవతెలంగాణ-కల్హేర్



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య ప్రజల మధ్య తగాదాలు మత విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్ అన్నారు. ఆయన బుధవారం రాత్రి మండల పరిధిలో భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు మారుమూల గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించడం కొరకు పాదయాత్ర జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా గ్రామ వీధుల్లో తిరిగారు. అనంతరం గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్ద ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగం పై దాడి చేస్తూ ప్రజల స్వేచ్ఛ హక్కులను హరిస్తూ ఎక్కడికక్కడ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ శాంతిభద్రతలను గాలికొదిలేసి పాలన కొనసాగిస్తుందన్నారు. దేశ అభివృద్ధిపై ప్రజల సంక్షేమంపై బీజేపీ ప్రభుత్వం దృష్టి పెట్టాలని రాజ్యాంగం జోలికి వస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. రాజ్యాంగం మార్చాలని దుర్మార్గమైన చర్యను ఆలోచనను బీజేపీ ప్రభుత్వం మానుకోవాలని లేదంటే త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు జంబికుంట మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి లింగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాధా కిషన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సంతోష్, ఉమేష్,దళిత మహిళలు, యువకులు, చిన్న పిల్లలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలను వేధిస్తున్న త్రాగునీటి ఎద్దడి

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని శంశోల్లా పూర్ గ్రామంలో ప్రజలను త్రాగునీటి ఎద్దడి సమస్య వేధిస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా బోర్లు పాడైపోయిన మరమ్మతుకు నోచుకోవడం లేదన్నారు. ఆ బోర్ల ద్వారా తాగునీటిని పొందుకునే ఎస్సీ,బీసీ కాలనీ వాసులు త్రాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దీంతో పాటు మిషన్ భగీరథ నీళ్ల కూడా రావడంలేదని ప్రజలు అంటున్నారు. బోర్లు పాడవటంతో తాగునీరు కోసం కాలనీ వాసుల కొంత దూరం వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ సమస్యలపై స్థానిక మండల అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ లేకుండా పోయింది. దీంతో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకొనే నాథుడు లేకుండా పోయింది. ఇప్పటికైన ఆ బోర్లకు మరమ్మతులు చేపట్టి నీటిని సరఫరా చేయాలని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరిం చాలని కోరుతున్నారు.

ఆందోల్-జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్‌గా మల్లారెడ్డి

నవతెలంగాణ-చౌటకూర్



ఆందోల్-జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్‌గా తిమ్మారెడ్డి గారి మల్లారెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చైర్మెన్‌తో పాటు 24 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. వ్యవసాయాన్ని పండగగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. సింగూరు లిఫ్టు ప్రాజెక్టు శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. రూ.170 కోట్లతో సింగూరు కాలువలకు సీసీ లైనింగ్ పనులను చేపడుతున్నామని తెలిపారు. అందోల్ నియోజకవర్గంలో ఫార్మా కాలేజ్, హాస్పిటల్‌ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. త్వరలో ఫార్మా పిజి కాలేజీని ఏర్పాటు చేస్తామన్నారు. సుల్తాన్పూర్ జేఎన్టీయూ త్వరలో విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందబోతుందని, చౌటకూర్ మండలానికి పీహెచ్‌సీ, అంబులెన్స్, పోలీస్ స్టేషన్, కేజీవిబి, పాఠశాలను మంజూరు చేశామని తెలిపారు. సింగూరును టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, నర్సింగ్ కాలేజ్, హాస్పిటల్, ట్రామా సెంటర్, 30 పడకల హాస్పిటలను త్వరలో మంజూరు చేస్తున్నామన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం.వ్యవసాయంలో రైతులు సాంకేతిక పద్ధతులను అనుసరించాలి. నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న ప్రదేశాలను రైతులు సందర్శించి, అవి ఇక్కడ అమలు చేయాలి. సంగారెడ్డి జిల్లా లోని మిగిలిన నియోజక వర్గాల్లో ఆత్మ కమిటీలను త్వరలో నియమిసామన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌లు అంజయ్య, సుహాసిని రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అంజిరెడ్డి, చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ, పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, ఆందోల్ ఆర్డీఓ పాండు, మండల తహసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ ఐ రాజు, మండల వ్యవసాయ అధికారిని ప్రవీణ, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-జహీరాబాద్



కార్యకర్తలు అభిమానులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే సేవలు అందిస్తానని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై నరోత్తం అన్నారు. గురువారం రంజోల్ గ్రామంలోని కాకతీయ కాలనిలో ఝరాసంఘం మండలం అనంత్ సాగర్ గ్రామం బి.శివన్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరప్ప, యస్.గోపాల్, సంతోష్,చెంగల్ జైపాల్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మంగంపేట సీతారామచంద్రుల రథోత్సవం

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల పరిధిలోని మంగపేట గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా స్థానికంగా గల సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణం నుంచి రథోత్సవ కార్యక్రమం గురువారం కనుల పండుగ సాగింది. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల మాజీ జడ్పీటీసీ కొలను బాల్రెడ్డి, మాజీ ఎంపీపీ దమ్మగొని రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్ సీజీఆర్ అధినేత చిమ్ముల గోవర్దన్ రెడ్డి, రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ బీఆర్ఎస్ బీజేపీ నాయకులు జగన్ రెడ్డి పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక నేతలు పాల్గొన్నారు.

జెండా మోసిన వారికే పదవులు

- ఆత్మ డైరెక్టర్లకు అభినందనలు
- మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట



కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే పదవులు దక్కుతాయని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. గురువారం జోగిపేట పట్టణం చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుడుం యాదయ్య, చిట్యాల మధు, కాలేద్‌లను జోగిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన స్వగృహంలో వారిని అభినందించారు. శాలువాలతో సన్మానించి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలకు సముచిత న్యాయం చేస్తారని రుజువైందన్నారు. నమ్ముకున్న కార్యకర్తలకు భరోసా ఇస్తారని ఆయన అన్నారు. మరొకసారి ఆత్మ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పార్టీ కార్యకర్త మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని పోతుల బొగుడలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త శివయ్య గౌడ్ (65) అకాల మరణ వార్త తెలుసుకొన్న ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మృతుని ఇంటికి చేరుకొని శివ గౌడు మృతదేహనికి పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. పార్టీకి నమ్మిన భంటుగా ఉంటూ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిని కోల్పోవడం ఆర్థిక తీరని లోటన్నారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఆయన వెంట శ్రీహరి, చంద్రశేఖర్, శ్రీకాంత్ తదితరులున్నారు.

ప్రతి ఇంటికి సబ్సిడీ గ్యాస్ అందించాలి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ గజ్వేల్ మండలం ఉపాధ్యక్షులు బారు అరవింద అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అధికారంలో వచ్చిన తర్వాత ఒకే నెలలో రూ.500 గ్యాస్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు. మండలంలో అనేక కుటుంబాలు సబ్సిడీ గ్యాస్‌కు పథకానికి వర్తించడం లేదన్నారు. అధికారులు, ప్రభుత్వం దానికి సంబంధించిన సైట్‌ను మూసివేసిందని ఆయన చెప్పారు. అదేవిధంగా 200 యూనిట్ల విద్యుత్తు వినియోగం సైతం అదే మాదిరిగా ఉందని ఆయన చెప్పారు. ఈ రెండు పథకాలకు సంబంధించిన సైట్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నిరుద్యోగులు ఉన్నారని వారందరికీ రాజీవ యువవికాసం పథకం వర్తింప చేయాలన్నారు. దళిత బంధువు, బీసీ బందు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. మండలంలో దళిత బంధు కేవలం కొలుగూరు గ్రామానికి పరిమితమైందని మిగతా 24 గ్రామాలకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

హెూమియోపతి వైద్యంతో ఆరోగ్యకర భవిష్యత్తు

ఎంపీ రఘునందన్ రావు



నవతెలంగాణ-దౌల్తాబాద్

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ మహేష్ హెూమియో క్లినికును మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ హెూమియోపతి దినోత్సవం సందర్భంగా హెూమియోపతి వైద్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెూమియోపతి వైద్య సేవలతో ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని ఆయన తెలిపారు. దౌల్తాబాద్ పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు దేవుడి లావణ్య నరసింహారెడ్డి మాజీ అధ్యక్షులు సరువు గారి భూపాల్ రెడ్డి, కుమ్మరి నరసింహులు, పోతరాజు కిషన్, నాయకులు రామస్వామి గౌడ్, సత్యనారాయణ గౌడ్ రమేష్ యాదగిరి ప్రసాద్ రావు కుర్మా గణేష్ వేణుగోపాల్ ఆనందం బాలకృష్ణ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ- రాయపోల్

రాబోయేతరం ఆరోగ్యవంతంగా ఉండాలంటే పౌష్టికాహారం అందించాలని పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు తప్పనిసరి పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్‌లో భాగంగా చేతుల పరిశుభ్రత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం,రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని,రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బుర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు.చేతి పరిశుభ్రత వలన కలిగే లాభాలు అపరిశుభ్రత వల్ల కలిగే సమస్యల పై అవగాహన కల్పించారు. మనం ప్రతిరోజూ తినే ఆహార పదార్థాలను చేతుల ద్వారానే తీసుకుంటామని అలాంటి చేతులు అపరిశుభ్రంగా ఉంటే అనేక కంటికి కనపడని సూక్ష్మజీవులు క్రిములు చేతులపై ఉంటాయని, మనలాగే చేతులను శుభ్రం చేసుకోకుండా ఆహారాన్ని తీసుకుంటే అనారోగ్యానికి గురవుతున్నారు. తప్పనిసరిగా మలవిసర్జనకు తర్వాత భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవడాన్ని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆ తర్వాతనే ఆహారపదార్థాలను భుజిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పున్నమ్మ , సరస్వతి, ఆయా రేణుక, గర్భిణి, బాలింత మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

నవతెలంగాణ-మిరుదొడ్డి



కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంకు చెందిన సంపత్ ప్రోద్భలంతో నాగయ్య వాగుపై గెయిల్ పరిశ్రమ రూ.కోటి ఆర్థిక సహకారంతో హై లెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక బాధ్యతగా పరిశ్రమకు వచ్చిన లాభంలో నుంచి రూ. కోటి ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమానికి సంస్థ చేసిన సహాయాన్ని మరవలేమన్నారు. అన్ని వర్గాల సంస్థలు, రాజకీయ పార్టీలు అన్నదాతల శ్రేయస్సుకు ముందుకు రావాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని 9 గ్రామాల సర్పంచులు విన్నపం మేరకు 44 జాతీయ రహదారి మెదక్ జిల్లా చేగుంట లో 169 మంది చనిపోయారనే ఉద్దేశంతో ప్రమాదాల నివారణకు వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసిన ట్లుగా నాగయ్య వాగు వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు అధికారంలో ఉన్న భారాస నిధులు మంజూరు చేయలేదని గుర్తు చేశారు. అదే విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభా కర్ రెడ్డి తాను అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదంటూ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేశానన్నారు. మిరుదొడ్డి ప్రధాన రహదారిని రూ. 4 కోట్ల నిధులతో మెరుగైన రవాణా వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తెచ్చానన్నారు. పలు అభివృద్ధి పనులను చేపడితే గత ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులను అప్పటి అధికార పార్టీ చేసిందని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. లక్ష్మీ నగర్, అందే గ్రామాలకు రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు. భాజపాప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అమర్ మొగుళ్ల మల్లేశం రోశయ్య కానుగంటి శ్రీనివాస్ యాదగిరి కుమార్ బిజెపి నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ

284వ రోజుకు చేరుకున్న అల్పాహార పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని డాక్యుమెంటరీ వీడియో డైరెక్టర్ అశ్విని అన్నారు. గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ నాలుగో సంవత్సరం 284వ రోజుకు చేరుకుంది. గురువారం స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో గుడాల రాధాకృష్ణ సౌజన్యంతో అల్పాహారంతో పాటు, బ్రెడ్, అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టార్ హెల్త్ డాక్యుమెంటరీ వీడియో డైరెక్టర్ అశ్విని, నరేందర్ సింగ్, హరి, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని,నిరుపేదలకు అండగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, లయన్ సంజయ్ గుప్తా,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవం

ఇందుప్రియాల్‌లో ఆధ్యాత్మిక శోభ..
రథోత్సవం దారి పొడవునా మహిళల మంగళహారతులు



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఇందుప్రియాల్‌లో వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. రథోత్సవం దారి పొడవునా మహిళల మంగళహారతులు దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా గురువారం స్వామివారు రథంపై ఊరేగారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. యువకుల కేరింతలు .నృత్యాలు బాజా బాజంత్రిల మధ్యం రాములోరి రథోత్సవం ముందుకు సాగడంతో దారి పొడవున యువకులు, గ్రామస్తులు, మహిళలు మంగళ హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సీత సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి విమాన రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అంతకుముందు రథోత్సవం ముందు వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుభాష్ రెడ్డి దంపతులు. విజయ రాజ్యంతో పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకుని రథాన్ని లాగారు. గ్రామ పురవీధుల్లో రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడంతో భక్తి పారవస్యం పెంపొందించింది. రథోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం అన్నారెడ్డి సుభాష్ రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో రథోత్సవం విజయవంతం అయ్యింది.

రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థాన ఆహ్వానం

100కిలోల తలంబ్రాలను ప్రకటించిన భద్రాచల దేవస్థానం



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల దేవస్థానం వారు గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సేవను గుర్తించి మూడోసారి అప్పగించిన కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం 45 రోజుల నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా నిర్వహించి భద్రాచల సీతారాముల కల్యాణానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించారు. సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలను 100కిలోలు రామకోటి సంస్థకు ఇవ్వనున్నట్లు భద్రాచలం ఆహ్వానం పంపిందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఈ ముత్యాల తలంబ్రాలను తీసుకొచ్చి కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న వేలాది భక్తులకు అందిస్తానని తెలిపారు.

చెక్కులు పంపిణీ చేయకపోతే ఫామ్ హౌస్ ముట్టడిస్తాం.



నవతెలంగాణ-గజ్వేల్ : కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని లేనియెడల గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ఫామ్ హౌస్‌ను, ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మండల అధ్యక్షులు అశోక్ గౌడులు హెచ్చరించారు. కళ్యాణ్ లక్ష్మి, షాదు ముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద ప్లే కార్డులతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలతో ప్రజలను ఆందోళనలకు గురి చేస్తున్నారన్నారు. గజ్వేల్ డివిజన్లో 832 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పెండింగ్లో ఉన్నందున వెంటనే వాటిని అర్హులకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రాములు, సురేష్, నత్తి శివకుమార్, వెంకట్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, నరసింహ ముదిరాజ్, నాగు ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మంద వెంకట్, భాస్కర్ రెడ్డి, ఆర్యే యాదవ్, మైస విజయ్, బీనమైన ప్రభాకర్, కుంకుమ రాణి, నీరజ, స్వరాజ్యలక్ష్మి, వడ్డేపల్లి ప్రసాద్, దువ్వల రాజు, గణపతి, శ్రీనివాస్, మహేష్ చారీ, సాయి కిరణ్, రాజేశ్వర్, వేణు గోపాల్ రాజు, కన్నా రజక, గోపాల్ యాదవ్, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.51వేల విరాళం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద తాళ్లల్లో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త దాసరి లింగమూర్తి(దాసు) రూ.51 వేల విరాళం అందజేశారు. ఈ మేరకు దేవాలయ రూ.51 వేలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోల రాజు, తాళ్లపల్లి వీరయ్య గౌడ్, కోల సతీశ్,గోనేపల్లి శివ గౌడ్, కోల యాదగిరి గౌడ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తమ గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి తమ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దాసరి లింగమూర్తి(దాసు) తన వంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.

రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ.10 వేల చందా

మండల కేంద్రమైన నంగునూరు బొత్తాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి రాంపూర్ మాజీ సర్పంచ్ ఆనగోని లక్ష్మి కుమారుడు ఆనగోని పరశు రాములు గౌడ్ రూ.10 వేల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం విరాళం డబ్బులను గౌడ సంఘం సభ్యులు జాగీరు ఎల్లా గౌడ్, బూరుగు నర్సింహులు గౌడ్, ఆరె. శ్రీనివాస గౌడ్ తదితరులకు గురువారం అందజేశారు.

ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్న కేంద్రం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



నవతెలంగాణ-చేర్యాల

ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతూ బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. వంట గ్యాస్‌పై రూ.50 పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద జనగామ-సిద్దిపేట రాజీవ్ రహదారిపై గ్యాస్ సిలిండర్‌తో ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన పదకొండు సంవత్సరాల కాలంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు అనేకసార్లు విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని విమర్శించారు. ఎన్నికల సమయాల్లో తగ్గిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ నిత్యవసర సరుకుల ధరలతో పాటు వంట గ్యాస్‌కు మరోసారి రూ.50 పెంచి ప్రజల రక్తాన్ని పీల్చుకు తింటున్నారన్నారు. ధరలు అదుపు చేయకుంటే బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, వలబోజు నర్సింహాచారి, గూడెపు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

విధినిర్వహణలో మృతిచెందిన పోలీసులకు పోలీసు శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. గురువారం రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుళ్ల పరంధాములు, వెంకటేష్ కుటుంబాలకు పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి రెండు కుటుంబాలకు రూ.16 లక్షల చొప్పున, మొత్తం రూ.32 లక్షలను వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పరంధాములు, వెంకటేష్ కుటుంబ సభ్యులకు రావలసిన మరికొన్ని బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, బి సూపరిండెంట్ అలీషా నిమ్మల ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ రవిరాజు, సీసీ నితిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-దుబ్బాక

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యంలో పలు సాకుల పేరిట కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బంది పెట్టవద్దని.. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం అక్బరుపేట భూంపల్లి మండలం చిట్టాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ ప్రవీణ్, దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, ఏపీఎం కృష్ణారెడ్డిలతో కలిసి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ప్రారంభించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు.

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలి

జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నూతనంగా రంగులు వేసి.. వారి జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ పరశురాములు,సీఏలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

నవతెలంగాణ - సిద్ధిపేట

పట్టణంలోని మైత్రివనం 11 కెవి పీడర్ కింద శుక్రవారం ఉదయం 7:30 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ పట్టణంలోని మైత్రివనం, కాకతీయ నగర్, రాజేంద్ర నగర్, బ్లాక్ ఆఫీస్ రోడ్, మహాశక్తి నగర్, ఆదర్శ నగర్, విఘ్నేశ్వర నగర్, వినాయక నగర్ లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని అన్నారు. ప్రజలు, పరిశ్రమల వారు తమకు సహకరించాలని కోరారు.

రాజ్యాంగాన్ని మనమే పరిరక్షించుకుందాం



నవతెలంగాణ-సిద్ధిపేట

రాజ్యాంగాన్ని మనం పరిరక్షించుకుందామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను పట్టణంలోని 31, 32, 43 వ వార్డులలో వార్డ్ కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం పూర్ణిమ, వహబ్, బైరి సాయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందన్నారు. ఐక్యంగా మనం ఉండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంప మహేందర్, బొమ్మల యాదగిరి, ముద్దమ్ లక్ష్మి పూజల గోపికృష్ణ, మార్క సతీష్ గౌడ్, కలిముద్దీన్, వహీద్ ఖాన్, నర్సింగ్ యాదవ్, సంతోషా, అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు



నవతెలంగాణ-చేర్యాల : కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చి 16 నెలలు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత వచ్చినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బి ఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేయడం తప్ప రాష్ట్ర ప్రజలకు వరగబెట్టింది ఏమి లేదని బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య విమర్శించారు. పట్టణ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయంపై ప్రభుత్వానికి ముందు చూపు లేక నీటి కరువును తీసుకొచ్చారని, బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు తప్ప ఏ ఒక్క అభివృద్ధి చేయలేకపోవడం విచారకరం అని అన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు విజయవంతం చేయడానికి పట్టణంలోని అన్ని వార్డుల మాజీ కౌన్సిలర్స్, వార్డు ఇన్చార్జిలు, వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టణం నుండి ప్రజలను అధిక సంఖ్యలో తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, ఏ ఎం సీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ లీడర్ మంగోల్ చంటి, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, నాయకులు శివ గారి అంజయ్య,తాడెం రంజిత, బి రెడ్డి ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీటీ ఎగ్జామ్ కు ఈనెల 12 వరకు అవకాశం

ప్రిన్సిపల్ కనకయ్య



నవతెలంగాణ-దుబ్బాక

మూడేళ్ల పైబడి సర్వీస్,నైపుణ్యం కలిగి ఉండి ప్రభుత్వ,ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న అభ్యర్థులు ఈ ఏడాది జూలైలో జరిగే "ఏఐటీటీ" ఎంట్రన్స్ కు ప్రైవేట్ అభ్యర్థులుగా ఐటీఐ పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 వరకు అవకాశం ఉందని ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపల్ జీ.కనకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉపాధి మరియు పారిశ్రామిక శిక్షణ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు (అప్రెంటిస్షిప్), ప్రాంతీయ కార్యాలయం వరంగల్ నందు రూ.100 లు చెల్లించి దరఖాస్తు పొందాలని సూచించారు.2018,2019 లో అడ్మిషన్స్ పొందిన ఎస్ సీటీ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని.. పలు సంస్థల్లో పనిచేస్తున్న సంబంధిత సంస్థ సర్టిఫికెట్లు,ఎంప్లాయిమెంట్ కార్డు కలిగి ఉండాలని వెల్లడించారు.ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకువెళ్దాం



నవతెలంగాణ-నార్సింగి : భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తూ, మహాత్మా గాంధీ త్యాగాలను మరిపింపజేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కడతామని జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్ అన్నారు. మండల వ్యాప్తంగా నిర్వహించే జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్యక్రమ కో ఆర్డినేటర్ రాజాగౌడ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజాగౌడ్ కు ఈ సందర్భంగా పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, టీజేఎస్ జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఈదురుగాలుల భీభత్సం..

నెలకొరిగిన 2 ఎకరాల మొక్కజొన్న



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో బుధవారం రాత్రి సమయంలో ఈదురుగాలులు భీభత్సం సృష్టించారు. మండల పరిధిలోని వడ్లూర్ గ్రామానికి చెందిన రైతు కుంభం మధు సాగుచేసిన సుమారు 2 ఎకరాల మొక్కజొన్న నెలకొరిగినట్టు ఏఓ సంతోష్ తెలిపారు.

ప్రతి పేదవాడికి సన్న బియ్యం పంపిణీ

- రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద పూరి గుడిసెలో కూడా సన్న బియ్యంతో భోజనం చేయాలనేదే కాంగ్రెస్ పార్టీ దేయమని రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మైపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి ప్రతి పూరి గుడిసేవారికి సన్నబియ్యం తినాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, యూత్ తూప్రాన్ యూత్ అధ్యక్షులు శశిభూషణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావేరి వెంకటరెడ్డి, రఘుపతి, మనోహరాబాద్ మండలం యువత అధ్యక్షులు నవీన్ ముదిరాజ్, మండల మైనార్టీ అధ్యక్షులు జావిద్ పాషా, సంతోష్ పంతులు, నరసింహ చారి, నాగరాజ్ గౌడ్, అనిల్ రెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మాజీ ధర్మేందర్, సత్యానారాయణ, ఇర్ఫాన్, నాగరాజ్ యాదవ్, రమేష్, బలరాం, నరసింహులు ,బిట్టు, అప్పర్ ,నర్సింగ్ రావు, శ్రీనివాసరెడ్డి, సురేష్రామస్వామి, గణేష్ గౌడ్ ,రఘు, బుజ్జి ,కార్తీక్, సమీర్ ,అజార్, వెంకటేష్ ,షారుక్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాలేశ్వరం నీటితో అలుగు పారిన గుండ్రెడ్డిపల్లి చెరువు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉమ్మన్నగారి భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ చెరువు నుండి గుండ్రెడ్డిపల్లి గ్రామ చెరువులోకి కాళేశ్వరం నీటిని గ్రామస్తులు స్వయంగా కృషిచేసి చెరువును నింపారు. ఈ సందర్భంగా కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొండపోచమ్మ సాగర్ లోకి వచ్చిన నీటిని రామాయంపేట కెనాల్ నుండి మొదటగా మల్కాపూర్ చెరువును నింపారు. అనంతరం గుండ్రెడ్డి పల్లి చెరువులోకి ఆ నీటిని గ్రామ రైతులు కృషి చేసి, కష్టపడి చెరువును నింపుకున్నారు. అంతకుముందు మండలంలోని పలు గ్రామాల చెరువులోకి కాలేశ్వరం నీరు సరఫరా చేయుటకు అవసరమైన మార్గాలను చూసి మండలంలోని పలు చెరువులను నింపాలని ఇరిగేషన్ అధికారులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక చొరవ తీసుకొని, జేఈడీఈలతో రైతులకు వాటర్ కంపల్సరీ రావాలని, ఎలాంటి మార్గాలు ఉన్నాయా అని, ఏమున్నా మీరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఉమ్మనగారి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపూర్, గుండ్రెడ్డిపల్లి రైతులు తమ సొంత డబ్బులు 4 లక్షల వరకు పోగు చేసుకుని వరి పంట పొలాలు ఎండిపోతున్నందున, కాలువ మరమ్మతులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో రైతుల డబ్బులతో రాళ్లు రప్పలు ఉండడంతో ఆ మట్టిని జెసిబి, హిటాచిలతో సహాయంతో తీసివేసి, మల్కాపూర్ లోని చెరువు, కుంటలను ఈరోజు వరకు నిండాయి. అనంతరం గుండ్రెడ్డిపల్లి చెరువులోకి నీరు చేరడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ కిష్టారెడ్డి, యాదిరెడ్డి, కృష్ణ, రాంరెడ్డి, రాములు, ఆంజనేయులు, మహేష్, రమేష్, స్వామి, తదితరులు చెరువులు పరిశీలించారు.

గర్భిణీ స్త్రీలకు వెయ్యి రోజులపై అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్

పోషణ పాక్వాడ లో భాగంగా మూడవ రోజు గజ్వేల్ మండల అహ్మదిపూర్ సెక్టార్ సింగాటం -2 అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు గురువారం మొదటి 1000 రోజులపై హ్యాండ్ వాష్ అవగాహన కార్యక్రమం ఆర్ బి ఎస్ కే కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సరిత హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారము తీసుకోవాలని తనకు పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు ఉన్న సమయాన్ని మొదటి వెయ్యి రోజులుగా పిలుస్తారన్నారు. ఈ సమయంలో తీసుకోవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారము గురించి వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని ఆరు నెలలు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ పి.కిరణ్ పాల్గొని మాట్లాడుతూ బిడ్డ జీవితం ఆరోగ్యంగా ఉండాలంటే మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ భవానీ, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ ఫాతిమా , భవానీ అంగన్వాడీ టీచర్లు మంజులత, అంభమ్మ, ఆశవర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారామచంద్ర రథోత్సవం

- మొక్కులు చెల్లించుకున్న గ్రామస్తులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామంలో సీతారామచంద్ర రథోత్సవాన్ని గ్రామస్తులు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన సీతరామ చంద్ర రథాన్ని గ్రామస్తులు లాగుతూ రథోత్సవంలో భాగస్వాములయ్యారు. పలువురు గ్రామ స్తులు ఉత్సాహంగా రథం వద్ద తమ మొక్కులు చెల్లించుకుని దర్శించుకున్నారు